




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 08 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 110 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రైతు ఆత్మహత్య బాధాకరం ...

- పుట్టింది బతకడానికి చావడానికి కాదు ..
- నిష్పాక్షికంగా విచారణ..
- బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

➤ మిగతా 3వ పేజీలో..

# 6 ప్రాజెక్టులపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్

హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్)

రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే ప్రాజెక్టుల మీద నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్ తో పాటు ఇటు కృష్ణా బేసిన్ లో అర్ధాంతరంగా ఆగిపోయిన ? ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్? ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు.

దాంతో పాటూ రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి.భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వీటన్నింటి మీదా అధికారులు దృష్టి పెట్టాలని%ె%వాటిని పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.



ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

ఇందులో భాగంగా గోదావరి బేసిన్ లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది.

తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

నీలంవాగు ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగు తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.



## పూరీ జగన్నాథ్ రథయాత్రలో తొక్కిసలాట..

### ఒకరు మృతి, 15మందికి గాయాలు

హైదరాబాద్,జూలై7అక్షరంన్యూస్)

ఒడిశాలో పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 15 మంది భక్తులు గాయపడగా, ఒక భక్తుడు చనిపోయాడు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను ఆస్పత్రికి తరలించారు. గాయపడిన భక్తులకు చికిత్స అందిస్తున్నారు.

53 ఏళ్ల తర్వాత పూరీలో జగన్నీథుని రథయాత్ర రెండు రోజుల పాటు కొనసాగుతోంది. 1971 నుండి, రథయాత్ర కేవలం ఒక రోజు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. కానీ ఈ ఏడాది మాత్రం రెండు రోజుల పాటు రథయాత్ర నిర్వహించారు. పూరీ జగన్నాథుని రథయాత్రకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఈసారి రెండు రోజుల పాటు రథయాత్ర నిర్వహించగా భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు

## అభిషేక్ శతకగర్జన.. అదరగొట్టిన పేసర్లు..

హైదరాబాద్,జూలై7 అక్షరంన్యూస్)



తొలి టీ20లో ఘోర ఓటమికి భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. పేసర్లు చెలరేగడంతో జింబాబ్వేపై వంద పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత అభిషేక్ శర్మ(100) మెరుపు సెంచరీ.. రుతురాజ్ గైక్వాడ్(77 నాటౌట్), రింకూ సింగ్ (48 నాటౌట్)ల విధ్వంసంతో 234 కొట్టిన భారత్.. ఆ తర్వాత ప్రత్యర్థిని 134కే ఆలౌట్ చేసింది. అవేశ్ ఖాన్(3/15), ముకేశ్ కుమార్(3/37)లు మూడేసి వికెట్లతో జింబాబ్వే నడ్డి విరిచారు.టీమిండియా నిర్దేశించిన భారీ ఛేదనలో జింబాబ్వేకు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఇన్నోసెంట్ కయా(4)ను ముకేశ్ కుమార్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత బ్రియాన్ బ్రెన్నెట్(26)తో కలిసి మరో ఓపెనర్ వెస్లే మధెవెరా(43) ఇన్నింగ్స్ నిర్మించాడు. అయితే.. ఈ జోడీని విడదీసి బ్రేక్ ఇవ్వడంతో జింబాబ్వే వికెట్ల పతనం మొదలైంది. ఓవైపు వికెట్లు పడుతున్న వెస్లే ఒంటరి పోరాటం చేసి స్కోర్ 120 దాటించాడు. చివర్లో లుకే జాంగ్వే(33) ధనాధన్ ఆడినా అప్పటికే లక్ష్యం కొండంత ఉంది. చివరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్ 100 పరుగులతో జయభేరి మోగించి సిరీస్‌లో బోణీ కొట్టింది.

## హైదరాబాద్‌లో రూ.2.9కోట్ల విలువైన బంగారం స్వాధీనం..!

హైదరాబాద్,జూలై7 అక్షరంన్యూస్)



హైదరాబాద్‌లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (%ణ=×%) అధికారులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.2.9కోట్ల వరకు ఉంటుందని అధికారులు ఆదివారం తెలిపారు. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు బస్సులో బంగారాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. బంగారం నాలుగు కిలోల వరకు ఉంటుందని డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు పేర్కొన్నారు. అక్రమంగా బంగారాన్ని పలువురు వ్యక్తులు తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు అధికారులు స్వాధీనం వలవేసి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు బట్టల్లో దారి స్మగ్లింగ్ చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 3,982.25 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని.. బంగారం విలువ రూ.2.9కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులపై కస్టమ్స్ చట్టం కింద అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.



## ఆషాఢ జాతర షురూ..

### గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం

హైదరాబాద్,జూలై7 అక్షరంన్యూస్)

హైదరాబాద్ నగరంలో ఆషాఢ మాస బోనాలు మొదలయ్యాయి. చారిత్రక గోల్కొండ కోటలో కొలువుదీరిన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించారు. లంగర్ చౌరస్తాలో డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో తొట్లు, రథంతో ఊరేగింపుగా బోనాలను ప్రారంభించారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో కొండపైకి తొట్లు, రథం ఊరేగింపు నిర్వహించారు. పోతురాజులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. హైదరాబాద్, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా, బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని అన్నారు.ఇవాళ గోల్కొండలో మొదలైన ఈ బోనాలు 9 వారాల పాటు ఘనంగా జరుగుతాయి. మళ్లీ గోల్కొండ కోటలనే బోనాలు ముగుస్తాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు దేశ, విదేశాల సందర్శకులు తరలివస్తారు.

## తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు..

### తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం.. చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూలై7 అక్షరంన్యూస్)

తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం.. చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసి ముందుకెళ్లాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెండు రాష్ట్రాలు గొడవలు పెట్టుకుంటే నీళ్లు రావని, సమస్యలు పరిష్కారం కావని, అభివృద్ధి జరగదని తెలిపారు. ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారిగా వచ్చారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసి ముందుకెళ్లాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెండు రాష్ట్రాలు గొడవలు పెట్టుకుంటే నీళ్లు



రావని, సమస్యలు పరిష్కారం కావని, అభివృద్ధి జరగదని తెలిపారు. ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారిగా వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ.. గొడవల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు.

సానుకూల చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్తే రెండు తెలుగు రాష్ట్రాలకు మంచిదని హితవు పలికారు. రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు అని చంద్రబాబు తెలిపారు.

తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ జెండా రెపరెపలాడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తామని ప్రకటించారు. ఏపీలో టీడీపీ విజయానికి తెలంగాణ టీడీపీ శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ నుంచి లక్షలాది మంది ఏపీకి వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. ఎన్నికల గెలుపులో హైదరాబాద్‌లో ఉన్న తెలుగువారు కీలకమని చెప్పారు.వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రైతు ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి..

- బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్
- ఆదేశాలతో మృతి చెందిన రైతు బోజేడ్ల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూ....
- ఖమ్మం పోలీస్ కమిషనర్ ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం..



ఖమ్మం/తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని మృతిని కుటుంబానికి సర్వత న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి వినతి పత్రం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం సభ్యులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,

ఎమ్మెల్సీ %ఁ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆర్.జె.సి కృష్ణ వారు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, రఘునాథ్ పాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, భాష బోయిన వీరన్న, పగడాల నరేందర్, లింగన్న బోయిన సతీష్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల ..

### రెండు రాష్ట్రాలకు మేలు చేకూర్చే జాతీయ రహదారులు జలవనరులు రైల్వే లైన్ ల పై చర్చ..





ఖమ్మం/తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో మర్యాద పూర్వక భేటీలో పలు అంశాలపై చర్చలు..పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజ్ కు అక్కడ నుంచి పులిచింతల నాగార్జున సాగర్ కు గోదావరి జలాలు తరలింపు భవిష్యత్ లో కీలకం....పట్టిసీమ టూ పులిచింతల లింక్ తో శ్రీశైలం నీళ్ళు రాయలసీమ సాగు నీటి కష్టాలు తీరుతాయి...తెలంగాణ కు మేలు జరుగుతుంది.....సత్తుపల్లి టూ కోవూరు రైల్వే లైన్....పెనుబల్లి టూ కొండపల్లి రైల్వే లైన్ పనులు పూర్తయితే ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరమని తుమ్మల సూచన....రైల్వే లైన్ తో బొగ్గు రవాణా పుణ్య క్షేత్రాలు సందర్శించే భక్తులకు ప్రయోజనకరం ...కొత్తగూడెం టూ పెనుబల్లి రైల్వే లైన్ పూర్తయింది... ఏపి లో రైల్వే పై దృష్టి పెట్టాలని తుమ్మల సూచన....ఇరు రాష్ట్రాలు అన్నదమ్ముళ్లా విడిపోయినా అభివృద్ధిలో కలసి సాగాలని ఇరువురి మధ్య చర్చలు....జల వివాదాలు లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో సాగేందుకు చంద్రబాబు అనుభవం ఎంతో దోహదం చేస్తుంది......భద్రాచలం ఐదు గ్రామాల విలీనం ఆవశ్యకత పై చంద్రబాబు కు వివరించిన మంత్రి తుమ్మల .....తెలుగు రాష్ట్రాలు తల ఎత్తుకుని ఉండేలా అభివృద్ధి చెందాలని చంద్రబాబు తో ఆశాభావం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల......చంద్రబాబు నాయుడు తో ఎంతో ఆప్యాయత భేటీ సాగిందితెలుగు రాష్ట్రాల అభివృద్ధి పై తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



కరీంనగర్, తిమ్మాపూర్ జులై 07 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్నురు కాపు మహిళలు ఇంటి నుంచి బోనం కుండలు నెత్తిన పెట్టుకొని ఆలయానికి బయలుదేరారు.శివసత్తుల పూనకాలతో డప్పు సప్పుల్లతొ,డిజే పాటలతో పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని.. గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని కోరారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో మున్నూరు కాపు సంఘం సభ్యులంతా ఐక్యతతో ఉంటూ భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

- కారకులు సీఐతో పాటు నలుగురు కానిస్టేబుల్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసి ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలి.
- మృతుడు ఎస్సై శ్రీనివాస్ కుటుంబీకులకు 2 కోట్ల నష్టపరిహారం చెల్లించాలి
- శ్రీనివాస్ భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం కల్పించాలి
- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

జ్యోతి నగర్, జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: అశ్వాపురం ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐతో పాటు నలుగురు కానిస్టేబుల్ లను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి కఠినంగా శిక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైన తరువాత కూడా దళితులు ఇంకా సమానత్వం కోసం పోరాడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారుఈ రోజుల్లో కూడా ఉన్నత కులాల వారు దళితులకు రాజకీయాల్లో గాని ఉద్యోగాల్లో గాని, సమాజంలో కానీ, తమతో సమానమైన హెూదా ఇవ్వడానికి సిద్ధంగా లేరని ఆరోపించారు.అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ను కులం పేరుతో వేధిస్తూ,అగ్రవర్ణాల అహంకారం ప్రదర్శిస్తూ నిత్యం వేధింపులకు గురిచేసి, ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సీఐ తో పాటు నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి చట్టపరమని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ను సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, సుభాని, శేఖర్, శివ నాగరాజు వేధింపులకు గురి చేయడంతో గత నెల 30న ఆత్మహత్యకు పాల్పడ్డాడని,గత వారం రోజులుగా హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మరణించడం బాధాకరమని అన్నారు.అగ్రకుల అహంకారంతో రాష్ట్రవ్యాప్తంగా దళిత ఉద్యోగులపై వేధింపులు కొనసాగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సీఐ, కానిస్టేబుల్ లను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని, శ్రీనివాస్ కుటుంబానికి 2 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, ఆయన భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్ , ముని మడుగుల సురేష్, చీదురు వసంతరావు, బండారి శివశంకర్, చీమల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి మృతికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి ..కోడం సామి




ఓదెల/ పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ రెడ్డి అనే యువకుడికి మృతికి కారకులైన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నేత మండల సిపిఐ నాయకుడు కామ్రేడ్ కోడం స్వామి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి అమాయకుడైన శ్రీకాంత్ రెడ్డి సంబంధించిన రెండు ఎకరాల భూమిని కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకొని అతనిపై దౌర్జన్యానికి దిగి ఒకానొక టైంలో మృతుడిపై భౌతికంగా దాడి చేసి మనోవేదనకు గురిచేసి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన వారిని కఠినంగా శిక్షించి మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని లేని పక్షంలో దళిత పోరాట సమితి పక్షాన ఎంతటి పోరాటంకైనా సిద్ధమని డిమాండ్ చేశారు అధికారులు వెంటనే శ్రీకాంత్ రెడ్డి మృతికి కారకులైన వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# ఘనంగా ఎమ్ ఆర్ పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివా రం ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవఎంఆర్పిఎస్ వ్యవస్థాపకఅధ్యక్షుడు మం ద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘ నంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా లోని ఎమ్మార్పీఎస్ గద్దె దగ్గర ఎమ్ ఆర్పి ఎ స్ ఎంఎస్పిల ఆధ్వర్యంలో కంతి ప ద్మారా వు మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి చేతు ల మీదుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవి ష్కరించారు. అనంతరం కేకు కట్ చేసి పం చి పెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎం ఆర్పిఎస్ ను కేవలం మాదిగల కోసమే స్థాపించినప్పటికీ మాదిగలకే కా కుండా సబ్బండ కులాలకు ఉపయోగపడే దిశగా మంద కృష్ణ మాదిగ ఎన్నో పోరాటా లు చేశారని ప్రత్యేకంగా వికలాంగులు వి ద్యార్థులు వృద్ధులు గుండె జబ్బుల బారిన పడిన చిన్నారుల కోసం అలుపెరుగని ఎ న్నో పోరాటాలు చేసి వారి హక్కులు సాధిం చడంలో ఎంతగానో కృషి చేశారని పేర్కొ న్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షు డు తిమోతి ఎంఎస్ఎఫ్ భూమేష్ రాజు బాబు నవీన్ ప్రవీణ్ రామ కృష్ణయ్య ఆశ య్యరాజు సంగయ్య ఆశయ్య కిషన్ తది తరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన కొలిమికుంట విద్యార్థులు



చొప్పదండి/ కరీంనగర్, జులై 07 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన ఇద్దరు మోడల్ స్కూల్ గౌడ విద్యార్థులు ఏగోళ్లపు చరణ్ , పంజాల హాసిని లకు బాసర ట్రిపుల్ ఐటి లో సీటు వచ్చిన సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొలిమికుంట తాజా మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత గౌడ విద్యార్థులకు వారి తండ్రులను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించినారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శికిరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పేరుమండ్ల వెంకట్రజం,ఏగోళ్ళపు రాజు గౌడ్, పంజాల గంగయ్య గౌడ్, ఏగోళ్లపు మల్లేష్ గౌడ్, ఏగోళ్లపు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట ఎస్ఐ ఆత్మహత్య పట్ల పండూరి వీరబాబు సంతాపం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / జులై 7 / అక్షరం న్యూస్ :- అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య పట్ల దమ్మపేటమండల సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు పండూరి వీరబాబు విచారం వ్యక్తం చేశారు. స్థానికంగా విధి, విధానాలు పట్ల ఎంతో నిజాయితీగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం లేదని, కేవలం దళితుడు అనే భావంతో అగ్రకులాలకు సంబంధించిన సాటి ఉద్యోగులు ఆయనను కించపరచడం వల్లే శ్రీనివాసరావు ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఈ రోజుల్లో కూడా ఇంతటి కులాహంకారం ఉందని, ప్రభుత్వ ఉద్యోగులకే ఇటువంటి దుస్థితి వాటిలిందని, సంబంధిత అధికారులను చట్టపరంగా శిక్షించి మృతిని కుటుంబాని కి స్థానిక శాసనసభ్యులు న్యాయం జరిపించాలని కోరారు.

## దమ్మపేట మండల రాజకీయ దురంధరుడు పానుగంటి అస్తమయం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జులై 7 / అక్షరం న్యూస్

దమ్మపేట మండల పరిధిలోని రాజకీయానికి పెట్టింది పేరుగా కొనసాగిన పానుగంటి సత్యం గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల, స్థానిక, మండల, వివిధ పార్టీకి సంబంధించిన నాయకులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పానుగంటి మరణ వార్త విన్న వెంటనే అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల, నియోజకవర్గ పరిధిలోని పానుగంటి సత్యం లాంటి నిజాయితీపరుడైన నాయకుడను కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన తెలియజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ మాట్లాడుతూ, పానుగంటి సత్యంకు, తన తండ్రి అయిన కక్కిరాల ధర్మలింగంకు ఎంతో అవినాభవా సంబంధం ఉందని, గతంలో రాజకీయ పోటీ అంటే ధర్మ లింగం, సత్యమే అనిఅన్నారు. పానుగంటి సత్యం కుటుంబ సభ్యులకు కక్కిరాల రమేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ జయంతిలో పాల్గొననున్న ఎంపీ రఘురాం రెడ్డి..



ఖమ్మం/తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్. రాజశేఖర రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జరిగే వేడుకల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొననున్నారు. ఉదయం 10:30 గంటలకు ఎంపీ హాజరు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల సమక్షంలో వైఎస్సార్ కు ఘన నివాళులు అర్పించి .. ఆ మహనీయుని సేవలను స్మరించుకోనున్నారు.

## వైయస్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 7 :

మండలంలోని కంచనపల్లి గ్రామంలో( నేడు సోమవారం) ఉదయం 9 గంటలకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిర్వహించే జయంతి వేడుకలు విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లోనే సోమాజీలు కోరారు ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## పురుగుల మందు తాగిన భార్యాభర్తలు

**భర్త మృతి, చికిత్స పొందుతున్న భార్య**

**సోమయ్య కుంట తండాలో అలుముకున్న విషాదం**





జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జూలై 7:

అప్పుల బాధ భరించలేక భార్య భర్తలు పురుగుల మందు తాగడంతో భర్త మృతి చెందగా, భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం సోమయ్యకుంట తండాలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం తండాకు చెందిన కేతావత్ సంతోష్ వ్యవసాయంతో పాటు హార్వెస్టర్ నడుపుతున్నాడు. హార్వెస్టర్ సరిగా నడకపోవడం, వ్యవసాయం అనుకూలించకపోవడంతో అప్పుల అధికమయ్యాయి. దీంతో కుటుంబంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఉదయం కేతావత్ సంతోష్ భార్య సరోజ ఇంట్లో పురుగుల మందు తాగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రికి చేరుకున్న సరోజ భర్త సంతోష్ (40) తీవ్ర మనోవేదన గురై జనగామ ఏరియా ఆసుపత్రి నుండి బయటికి వెళ్లి సోమయ్య కుంట గ్రామంలోని వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి బెంగళూరులో ఉన్న తన సోదరునితో ఫోన్లో మాట్లాడాడు, దీంతో వెంటనే అతను గ్రామస్తులను అప్రమత్తం చేయడంతో స్థానికులు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి సంతోష్ ను ఆస్పత్రికి తరలించగా అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు, కాగామృతుని మృతుని భార్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లుకుటుంబ సభ్యులు తెలిపారు, కాగా సోమయ్య కుంట తండాలో విషాదచాయలు అలుముకున్నాయి మృతునికి ఇద్దరు కుమార్తెలుశైలజ, నిహారిక, కుమారుడు హేమంత్లు ఉన్నారు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## నిరుపేద కుటుంబానికి మల్లవరం పోలీసులు అండ..

**35 వేల ఆర్థిక సాయం అందజేత,**

**అభినందించిన గ్రామస్తులు..**



ఖమ్మం/ తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన పోలీసులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి రూ.35వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అదే గ్రామానికి చెందిన శెట్టిపల్లి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యం మృతి చెందగా ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఉండటానికి సరిగా ఇల్లు కూడా లేదు. పూరి గుడిసె కావడంతో వర్షం వస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ విషయం తెలుసుకున్న మల్లారం పోలీసులు తమ వంతు సహాయంగా రూ.35వేలను ఆదివారం ఆ కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలుస్తున్న పోలీసులను మల్లారం గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లారం పోలీసులు పాల్గొన్నారు.

## బీరప్ప బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పలువురు నాయకులు



ఓదెల/పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలం గూడెం గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి బోనాల కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు బీరప్ప బోనాల మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం బీరప్ప స్వామి బోనమెత్తి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ముందుగా కురుమ కులాస్తులకు బీరప్ప బోనాల శుభాకాంక్షలు తెలుపుతూ తప్పకుండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామంలో ఆలయాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు కురుమ యువ చైతన్య జిల్లా అధ్యక్షులు గోవింద్ ఎల్ల స్వామి మాట్లాడుతూ నూతన దేవాలయాన్ని కురుమ కులస్తులు దాతల సహకారంతో నిర్మించుకోవడం జరిగిందని కురుమ కులస్తులు నూతన దేవాలయాన్ని ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు దీనికి ఫిక్స్ చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు కురుమ కులస్తులు బోనాలతో పోచమ్మకు బీరన్న కు నైవేద్యం సమర్పించుకోవడం జరిగిందని గ్రామంలో నిర్మించిన నూతన గుడికి ఆర్థికంగా ముడి సరుకుల రూపంలో సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు విజయరమణారావు, టీఆర్ఎస్ పార్టీ నేత దాసరి ఉష, మాజీ జడ్పీటీసీ గంట రాములు, బీజేపీ నేత కొండయ్య, కుల పెద్దలు రాజ కొమురయ్య, బీరయ్య, ఓదెలు, కుమారస్వామి, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు









**రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నేతలు..**

ఖమ్మం/తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

చింతకాని మండలం ప్రొద్దుటూరులో రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా అధ్యక్షుడు తాత మధు, చైర్మన్ కమల్ రాజ్.వారు పరామర్శించారు.రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నేతలు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతున్న వారికీ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది.రెవెన్యూ అధికారులు ఇక్కడ మంత్రి అండతో లంచాలకు అలవాటు పడినారు.అయన భూమి ఆయనుకు దక్కేలా పోరాటం చేస్తాంఎమ్మార్వో ఎస్. ఐ పై పై చర్యలు తీసుకోవాలి25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్కెసిఆర్ ఈ ప్రాంత రైతులను అనేక రకాలుగా ఆదుకున్నారు.నిందితుల ఇళ్లకు భట్టి వెళ్ళటం ఏమిటని ప్రశ్నించిన పల్లాబిఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే చర్యలు తప్పవు.రైతుల ఉసురు కాంగ్రెస్ పార్టీ కి తగులుద్ది.మేము అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారిపై అక్రమ కేసులు పెట్టేలేదు.జిల్లాలో రైతులు చనిపోతుంటే రెవిన్యూ శాఖ మంత్రి ఫామ్ హౌస్ లో సేద తీరుతున్నాడు.జిల్లాలో 4గురు రైతులు చనిపోతే వ్యవసాయ శాఖ మంత్రికి పరామర్శించే సమయంలో లేదాసమయం అంతా ఎమ్మెల్యే లా కొనుగోలులా పై దృష్టి పెడుతున్నారు.మేము అధికారంలో వచ్చాక పాలన కంటే ముందుగా ఎమ్మార్వో,ఎస్సై పై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రైతు ఆత్మహత్య బాధాకరం ...









- **పుట్టింది బతకడానికి చావడానికి కాదు ..**
- **నిష్పాక్షికంగా విచారణ..**
- **బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు**
- **అంతా నా వాళ్లే.. రాజకీయాలకు స్థానం లేదు**
- **రైతు ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేస్తాం, అన్ని విధాల ఆదుకుంటాం..**
- **మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

ఖమ్మం/తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చేపల సొసైటీ, ఇరిగేషన్ కు సంబంధించి.. తన భూమి, వేసినటువంటి మెరకను తొలగించారని రైతు ప్రభాకర్ మనస్థాపన చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు మీడియా ద్వారా మిగతా వారిద్వారా తెలిసింది. రైతు తండ్రి తో మాట్లాడాను, వారి శ్రీమతితో పిల్లలతో మాట్లాడాను, జరిగిన సంఘటన చాలా బాధాకరం, ప్రాణం చాలా విలువైనది, మనం పుట్టింది బతకడానికి కానీ చావడానికి కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించిన అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కారం మార్గం వెతుకొని బతకడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎవరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. రైతును ఆత్మహత్యకు పురిగొల్పి.. దానికి దారి తీసిన పరిస్థితులు కల్పించిన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే.. నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైన వారి పైన చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించానని తెలిపారు. ఇక్కడ అందరూ మా వాళ్లే.. అందరూ నా వాళ్లే.. జరిగిన పొరపాటుకు ఎవరూ కారణమైన సరే.. ఎవరిని ఉపేక్షించేది లేదు, ఎవరిని వదిలిపెట్టేది లేదు అన్నారు. బాధిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్టుగా .. ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా... రైతు ప్రభాకర్ భూమికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. చేపల సొసైటీ, ఇరిగేషన్, రెవెన్యూ వారితో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకొని.. శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ను ఆదేశించాను అన్నారు. పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిగా ఏర్పాటు చేస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. వారు చదువుకున్నంత కాలం చదివిస్తాను ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఇతరత్రా సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు రాసి ఇచ్చారు వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం ఎలాంటి ఇబ్బంది లేదు అన్నారు. ఇక్కడ అందరూ మావాళ్లే.. ఇటువంటి కేసుల్లో అసలు పార్టీలకు సంబంధమే లేదు... స్థానం లేదు ఇది మానవత్వంతో అందరూ చూడాల్సిన సంఘటన.. ఏ పార్టీ వారైనా మనిషే.. మనిషి ప్రాణం విలువైనది అని పేర్కొన్నారు.

ఈ సంఘటనలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

## కష్టాలలో తోడుగా పేదలకు అండగా ఎమ్మెల్యే విజ్జన్న





ఓదెల/ పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలం,హరిపురం గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా లక్ష్మణ్ కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ. 1,10,000/- ( ఒక లక్ష పది వేల రూపాయలు) ఎల్ వో సి చెక్కును అదేవిధంగా కొలనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా శ్రీనివాస్ రెడ్డి కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,25,000/- (రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు) ఎల్ ఓ సి చెక్కులను ఆదివారం రోజున ఉదయం బాధ్యత కుటుంబ సభ్యులకు శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేతుల మీదుగా చెక్కులను అందజేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## మధిర, ముదిగొండ మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విస్తృతంగా పర్యటించి, పలు గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు ..







ఖమ్మం /తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్)

ఆదివారం మధిర నియోజకవర్గ ముదిగొండ మండలంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు విస్తృతంగా పర్యటించి, పలు గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రూ. 440.00 లక్షల అంచనా వ్యయంతో వల్లాపురం నుండి గంధసిరి వరకు

బిటి రోడ్డు నిర్మాణం, రూ. 750.00 లక్షల అంచనా వ్యయం తో గంధసిరి నుండి పెద్దమండవ వరకు బిటి రోడ్డు, రూ. 325.00 లక్షల అంచనా వ్యయంతో గంధసిరి నుండి అమ్మపేట శ్రీ వెలగొండ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ. 545.00 లక్షల అంచనా వ్యయంతో గంధసిరి నుండి బాణాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ. 430.00 లక్షల అంచనా వ్యయంతో పెద్దమండవ నుండి మల్లారం బిటి రోడ్డు, రూ. 290.00 లక్షల అంచనా వ్యయంతో వల్లభి నుండి మంగాపురం బిటి రోడ్డు, రూ. 300.00 లక్షల అంచనా వ్యయంతో వల్లభి మల్లారం రోడ్డు నుండి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు బిటి రోడ్డు, రూ. 280.00 లక్షల అంచనా వ్యయంతో మల్లారం నుండి మల్కాపురం వరకు బిటి రోడ్డు, రూ. 230.00 లక్షల అంచనా వ్యయంతో మల్లారం నుండి గంద్రాయి వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంఖుస్థాపన లు చేశారు. వన మహోత్సవం పురస్కరించుకుని వల్లాపురం గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మంచి రహదారుల నిర్మాణం పూర్తి చేస్తానని, గ్రామాల్లో అంతర్గతంగా ప్రతి ఇంటి వాకిలి ముందు సిసి రోడ్ల నిర్మాణాలు చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. మంజూరయిన రహదారులు నాణ్యతాపరంగా ఎక్కడా రాజీపడకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీవి ఆధ్వర్యంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలకు ఆత్మీయ వీడ్కోలు





కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 07 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎంపిపిలు, జెడ్పిటిసిల పదవికాలం ముగిసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఆద్వర్యంలో వారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వొడితేల సతీష్ కుమార్, సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు ముఖ్య అతిథులుగా హాజరై జెడ్పీటీసీలను ఎంపీపీ లను శాలువాలతో ఘనంగా సన్మానించి శీల్డ్ లను ప్రదానం చేశారు.అనతంరం కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలన చేసే దశలో నిధుల విషయంలో జెడ్పీటీసీ, ఎంపీపీ లకు పేమెంట్ లు రాక కొంత ఇబ్బంది కలిగిందని ఈ విషయంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు మనస్పూర్తిగా ముందుకచ్చి పనిచేయలేకపోయారని, మొన్న జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ఫలితాల్లో ఇది కూడా కారణమేనని, తెలంగాణ అంశాన్ని మళ్ళీ లేవనెత్తినే బిఆర్ఎస్ పార్టీ ప్రజల గుండెల్లో ఉంటుందని కేసిఆర్ ని కోరుతున్నానని రానున్న రోజుల్లో ప్రజలకోసం పోరాడి తిరిగి అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ...ఎంపిటీసీలు, ఎంపీపీలు, జెట్పీసీలు ఐదు సంవత్సరాల కాలాన్ని ముగించుకుని పదవీవిరమణ చేసిన తరువాత వారికి సన్మానం చేయడం మా బాద్యతని మీరు పదవికి మాత్రమే విరమణ చేశారని బాధ్యతలకు విరమణ జరగదనిని ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు పనిచేసారని ఏ పార్టీ ఐతే అవకాశం ఇస్తే జెడ్పీటీసీ గా



ఎన్నికయ్యారో మిగతా శేష జీవితం కూడా పార్టీకోసం పని చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.1995 ఆగస్టు 26న పేపర్లలో ఇప్పటికే హెూటల్ వైశ్రాయ్ కి చేరుకున్న 110 ఎమ్మెల్యేలు అనే గొప్ప వార్త రాష్ట్రంలో వచ్చిందని ఇలాంటి అసత్యపు వార్తలతో ఎమ్మెల్యేలను జమచేసి ఎన్టీరామారావు కూలగొట్టిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.తెలంగాణలో రెవంత్ రెడ్డి ఇదే సూత్రం పాటిస్తున్నాడని ఇది మైండ్ గేమ్ అని అన్నారు.తెలంగాణలో సరైన నాయకత్వం కలిగిన పార్టీ బీఆర్ఎస్ తప్ప ఏది లేదని ప్రజల పక్షనా పోరాడి మళ్ళీ కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ....బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ఇప్పటి వరకు తన భర్త తాను బిఆర్ఎస్ లో ఉంటూ ఎన్నో పదవులు అనుభవించామని జెడ్పీటీసీ గా గెలిచిన తరువాత జెడ్పీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళా కావడంతో పార్టీ అధినేత కేసీఆర్ అదేశంతో జడ్పీటీసీలంతా తనను ఎన్నుకున్నారని తాను కేసిఆర్ కు,బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉన్నానని, తనపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారంపై స్పందిస్తూ తాను పార్టీ మారే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ లోనే ఉండి పార్టీనీ బలోపేతం చేసి బిఆర్ఎస్ కు పూర్వ వైభవం వచ్చే వరకు తనవంతు సహకారం ఉంటుందని బదులిచ్చారు. మాజీ జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ...బిఆర్ఎస్ ఇచ్చిన టికెట్ తో జెడ్పిటిసిగా పోటీ చేసి గెలిచానని ఈ విషయాన్ని గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ నిధులు, ఎమ్మెల్యే నిధులను మండలంలోని ప్రతీ గ్రామ అభివృద్దికి ఖర్చు చేసి మండల అభివృద్ధికి కృషి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే రసమయి బిఆర్ఎస్ పార్టీదేనని గుర్తు చేశారు. గడిచిన ఐదేళ్లలో ఒక సంవత్సరం కరోనా, రెండు సంవత్సరాలు ఎన్నికలతో చివరి ఆరు నెలలు సమయం వృదా అయినా ఉన్న రెండేండ్లలో మండల అభివృద్ధికి పాటుపడ్డామని అన్నారు. కరీంనగర్ జిల్లా పరిషత్ చరిత్రలో ఎంతో మంది జెడ్పిటిసిలు, ఎంపీపీలు ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యారని, రానున్న రోజుల్లో మరింతగా రాణించి ప్రజలతో మమేకమై అవకాశం వస్తే అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉండాలని మనోధైర్యాన్ని కోల్పోకుండా ఆత్మస్థైర్యంతో ఉండాలని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఐదు ఏండ్లలో నన్ను జెడ్పీటీసీగా గెలిపించిన మానకొండూర్ మండల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, జెడ్పీటీసీగా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే రసమయి కి బిఆర్ఎస్ పార్టీకీ అదినేత కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీకీ చెందిన ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎస్ఐ మృతదేహంతో రోడ్డు పై రాస్తారోకో

**ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి..**

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**

వరంగల్ జిల్లా/నల్లబెల్లి/జూలై7/అక్షరం న్యూస్ :

జూన్ 30 వ తారీకు ఆత్మహత్య యత్నానికి పాల్పడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేసి రిమాండ్ చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట లో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఎస్సై భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు రాజీవ్ గృహం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏసీబీ కిరణ్ కుమార్ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుంచి హామీ వచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదని రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

## కుటుంబ సభ్యులతో కలిసిబోనం సమర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

జ్యోతి నగర్ జులై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిరామగుండం ఎమ్మెల్యే క్యాం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారికి ఆదివారం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కుటుంబంతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం



ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# చిత్రోదయం

# అసలు కథంతా ముందున్నది







## కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య

హైదరాబాద్, జూలై 07 అక్షరంన్యూస్)

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్ , అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు. దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. త్వరలోనే ఈ సైన్స్ ఫిక్షన్ రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టు కున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు. ఇప్పుడు నాగ్ అశ్విన్ కామెంట్స్‌తో అవి రెట్టింపయ్యాయి.

# భారతీయుడు-2 రన్‌టైమ్ 3.04 గంటలు

సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్




హైదరాబాద్, జూలై 07 అక్షరంన్యూస్)

ప్రముఖ నటుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భారతీయుడు 2'సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా వస్తోంది. తాజాగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి చేసుకుంది. కొన్ని సూచనలు ఇస్తూ సెన్సార్ బోర్డు దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. 'భారతీయుడు 2' రన్‌టైమ్ ఏకంగా 3.04 గంటలు ఉంది. కొన్ని సన్నివేశాల్లో ఉపయోగించిన పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డ్ చిత్రబృందాన్ని సూచించింది. ఇంత నిడివి ఉన్న చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే అందుకు తగిన కథ, కథనాలు ఉండాలి. అయితే శంకర్ ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయన్నారు. జులై 12న ఈ సినిమా విడుదల కానుంది.ఇటీవల వచ్చిన 'యానిమల్', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలు మూడు గంటలకు పైగా రన్‌టైమ్‌తో విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి జాబితాలో కమల్ హాసన్ 'భారతీయుడు 2' చేరింది. ఆ సినిమాలన్నీ విజయం సాధించి కలెక్షన్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే 'భారతీయుడు 2'పై భారీ అంచనాలున్న నేపథ్యంలో ఈ చిత్రం కూడా మంచి వసూళ్లు సాధించడం ఖాయమని సినీప్రియులు అభిప్రాయ పడుతున్నారు. 'భారతీయుడు' 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది. సేనాపతి పాత్రలో కమల్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. అవినీతిపై ఉద్దం చేసే లక్ష్యంతో చిత్ర కథ నడవనుంది.

# వినూత్న కథాంశంతో ..సరిపోదా శనివారం మూవీ




హైదరాబాద్, జూలై 07 (అక్షరంన్యూస్))

'సరిపోదా శనివారం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. నాని ఇందులో సూర్య అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. ఆ పాత్రకు సంబంధించిన రెండో లుక్‌ను గురువారం విడుదల చేశారు. శనివారాల్లో యాక్షన్ కోణంలో హింసాత్మకంగా కనిపించే సూర్య.. మిగిలిన రోజుల్లో ఎలా ఉంటాడన్నది ఈ ప్రచార చిత్రంతో చూపించారు. నాని ఆ పోస్టర్‌లో పక్కింటి కుర్రాడి తరహాలో బైక్‌పై చిరునవ్వులు చిందిస్తూ రావడం కనిపించింది. 'వినూత్నమైన కథాంశంతో రూపొందుతోన్న యాక్షన్ చిత్రమిది. దీంట్లో నాని పాత్ర రెండు కోణాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది' అని చిత్రవర్గాలు తెలిపాయి. ఇది ఆగస్టు 29న థియేటర్లలోకి రానుంది. సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: జి.మురళి.

# ఎన్‌ఆర్‌కె 21 టైటిల్‌తో నందమూరి కళ్యాణ్ రామ్ తాజా చిత్రం

నందమూరి కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న కొత్త చిత్రం ఎన్‌ఆర్‌కె 21.. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్, అశోక క్రియేషన్స్ అశోక్ వర్ధన్ ముప్పా , సునీల్ బులుసు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ పరిసరాల్లో శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ రోజు కళ్యాణ్ రామ్ జన్మదినం సందర్భంగా మేకర్స్ సినిమా నుంచి ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి కళ్యాణ్ రామ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్టర్‌లో చుట్టూ మనుషులు అగ్నికి అహుతై ఉండగా చేతిలో నిప్పుతో కల్యాణ్ రామ్ ఉన్న లుక్‌ను విడుదల చేసారు.

# క్రీడోదయం

## ఒరిజినల్ ప్రపంచకప్ ట్రోఫీ ఎక్కడుంది?

హైదరాబాద్, జూలై 07 అక్షరంన్యూస్)

సుమారు 17 ఏళ్ల తర్వాత చారిత్రాత్మక టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బార్బోడోస్ నుంచి భారత్‌కు తిరిగొచ్చిన రోహిత్ శర్మ అండ్ కో.. గురువారం టీమిండియా ముంబైలో విజయోత్సవ పరేడ్‌ను నిర్వహించింది. ఈ తరుణంలో ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. టీమిండియా వద్ద ఉన్నది ఒరిజినల్ ట్రోఫీ కాదు.! మరి ఒరిజినల్ ఎక్కడుందో తెలుసా.? వెస్టిండీస్, యూఎస్ సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్ ట్రోఫీ కోసం వివిధ దేశాలు తలబడ్డాయి.




ఇందులో టీమిండియా ఫైనల్‌కు చేరుకొని విశ్వవిజేతగా నిలిచింది. అయితే రోహిత్ అండ్ కో తమతో పాటు భారత్‌కి తీసుకొచ్చింది ఒరిజినల్ ట్రోఫీ కాదు. ఐసీసీ తమ టోర్నమెంట్లకు సంబంధించిన ఒరిజినల్ ట్రోఫీలను కేవలం ఫోటోషూట్స్‌కి మాత్రమే అందిస్తుంది. విజేతలు తమ దేశానికి తీసుకెళ్లేందుకు అచ్చం అలాంటిదే ఇయర్, ఈవెంట్ లోగోతో డూప్లికేట్ సిల్వర్‌వేర్ ట్రోఫీని ఐసీసీ స్వయంగా తయారు చేసి అందిస్తుంది. గెలిచిన జట్టు పేరు చెక్కబడిన ఒరిజినల్ ట్రోఫీ దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలోనే ఉంటుంది. కాగా, ఈ ఒక్క సీజన్‌కు మాత్రమే ఐసీసీ ఇలా చేయలేదు. ఇప్పటివరకు ప్రతీ టోర్నమెంట్‌కు.. ఇలానే డూప్లికేట్ సిల్వర్‌వేర్ ట్రోఫీని తయారు చేస్తూ వస్తోంది ఐసీసీ.

## జింబాబ్వే టూర్‌లో సంచలనాలకు సిద్ధమైన వాషింగ్టన్ సుందర్

టీమ్ ఇండియా ప్రముఖ ఆల్ రౌండర్ ఆటగాడు రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20కి రిటైర్మెంట్ ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు టైటిల్ గెలిచిన వెంటనే జడేజా ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పాడు. తొలుత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా, ఆ తర్వాత జడేజా కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. రవీంద్ర జడేజా రిటైర్మెంట్ తర్వాత భారత జట్టులో భారీ లోటు కనిపిస్తుంది. మూడు విభాగాల్లోనూ జడేజా కీలక పాత్ర పోషించాడు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, అతను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కొన్ని అద్భుతమైన షాట్లు కూడా ఆడాడు. తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడంలో ప్రవీణుడు. అతని ఫీల్డింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. జడేజా తన అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో 74 మ్యాచ్‌ల్లో 515 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 54 వికెట్లు తీశాడు.ఇప్పుడు టీ20లో జడేజా తర్వాత అతని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారనేది ప్రశ్నగా మారింది. అక్షర్ పటేల్ ఇప్పటికే జట్టులో ఉన్నాడు. అతను ఆడటం ఖాయం. అయితే టీమ్ ఇండియాకు వాషింగ్టన్ సుందర్ రూపంలో మరో ఆప్షన్ కూడా ఉంది. జడేజాలాగే సుందర్ కూడా బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమర్థుడు. అతనికి చాలా అనుభవం ఉంది. ఇంతకు ముందు కూడా టీమ్ ఇండియాకు ఆడాడు. వాషింగ్టన్ సుందర్ భారత్ తరపున ఇప్పటివరకు మొత్తం 4 టెస్టులు, 19 వన్డేలు, 43 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. దీంతో అతడు భారత జట్టుకు కొత్త కాదని అర్థమవుతోంది. ఇప్పటి వరకు జడేజా, అక్షర్ పటేల్, అశ్విన్ ఉండటంతో సుందర్ జట్టులో చోటు దక్కించుకోలేక పోయినా ఇప్పుడు సువర్ణావకాశం వచ్చింది. ప్రస్తుతం జింబాబ్వే టూర్‌లో ఉన్న అతను అక్కడ బాగా రాణిస్తే రవీంద్ర జడేజాకు ప్రత్యామ్నాయంగా ఎదగగలడు. అక్షర్ పటేల్ రేసులో ముందంజలో ఉండవచ్చు. కానీ, వాషింగ్టన్ సుందర్ కూడా బలమైన వాదనను వినిపించవచ్చు. ఇప్పుడు అతనికి భారత జట్టులో అవకాశం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జింబాబ్వేతో జరిగే తొలి టీ20 మ్యాచ్‌కి టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11: శుభమాన్ గిల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, జితేష్ శర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్/తుషార్ దేశ్‌పాండే.

# చర్చలు ఎల్లవేళలా ఆహ్వానించదగ్గవే !





హైదరాబాద్, జూలై 07 అక్షరంన్యూస్)

రౌతు చురుకుగా ఉంటే..గుర్రం దౌడు తీస్తుంది. లేకుంటే నింపాదిగా నడుస్తుందన్నది సామెత. ఏ రాష్ట్రమైనా అభివృద్ధిలో పరుగు తీయాలంటే సమర్థుడైన నాయకుడు ఉండాలి. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తే...ప్రజల తప్పకుండా ఆదరిస్తారు. వారినే అందలం ఎక్కిస్తారు. ఈ ఒక్క సూత్రంతో పాలన సాగిస్తే అటు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు...ఇటు నాయకులు కూడా మంచి పేరు సంపాదించు కుంటారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా నేతలను దౌడుయించారు. రాష్ట్ర విభజన తరవాత ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు ఆగమయ్యాయి. గత పదేళ్లలో తెలంగాణను విధ్వంసం చేసిన ఘన చరిత్ర కెసిఆర్‌ది. ఎపిని గత ఐదేళ్లలో దివాళా తీయించిన ఘనుడు వైఎస్ జగన్. వీరిద్దరి కారణంగా ఉమ్మడి ఎపిలో లేని సమస్యలు, అప్పులు ఇరు తెలుగు రాష్ట్రాలకు అంటుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వల్ప అప్పుల్లో ఉంటే ఇప్పుడు రమారమి 20 లక్షల కోట్ల అప్పుల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. అంటే విబజన వల్ల మంచి జరిగిందా లేక చెడు జరిగిందా అన్నది ఆలోచన చేయాలి. అప్పులు చేసిన రెండు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. ఇకపోతే విభజనకు శ్రీకారం చుట్టిన నాటి యూపిఎ సర్కార్ విభజన సమస్యలపై స్పష్టత లేకుండా కాగితం చింపినట్లు చింపి పారేసింది.ఎవరి ఆస్తులు వారికి పంపి పెద్దతరహా లో పంచాయితీ చెప్పకుండా వదిలేసింది. ఈ క్రమంలో చర్చలు జరపాలని ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం, అందుకు శనివారం హైదరాబాద్వ ఏదిక కావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. దీంతో పదేళ్లుగా నానుతన్న కొన్ని సమస్యలకయినా పరిష్కారం దక్కగలదు. ఇకపోతే విభజన వల్ల అటు జగన్ కుటుంబం, ఇటు కెసిఆర్ కుటుంబ, వారిని నమ్ముకున్న కొందరి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. అప్పులు మాత్రం ప్రజల నెత్తిన పడ్డాయి. బిజెపి కూడా గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా సమస్యలను పరిష్కరించలేదు. అందుకు చొరవ కూడా చూపలేదు. బిజెపి సమర్థతకు ఇది నిదర్శనంగా చూడాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఆర్మీభూములను కొంత వదులుకుంటే ..రోడ్డు వేయడానికి కుదురుతుంది. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి వాళ్లు ఇలాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థ నేతలుగా నిరూపించుకున్నారు. ఇకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన,పదేళ్ల తర్వాత కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గత ముఖ్య మంత్రులు ఏనాడూ చొరవచూపలేదు. కెసిఆర్, జగన్ మీటింగ్‌లు పెట్టుకున్నా సమస్యలపై చర్చించలేదు. పరస్పరం స్వార్థ ప్రయోజనాలు, ఆస్తులు కాపాడుకునేలా చర్చ చేశారు తప్ప , విభజన సమస్యలపై ఏనాడూ దృష్టి సారించలేదు. ఈ తరుణంలో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగ ఆసిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు తమ స్థాయిలో సమావేశం కావాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. చర్చలు మొదలయితే..ఎక్కడో ఒక దగ్గర దానికి పరిష్కారం దక్క గలదు. ఒక్కసారి సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలనో,అవుతాయనో అశించడం కూడా సరికాదు. ఇలాంటి సమావేశాల ద్వారా మున్ముందు కొన్ని సమస్యలయినా పరిష్కారం కాగలవు. ఉదాహరణ కు భద్రాచలంను అనుకుని ఉన్న ఐదు గ్రామాల సమస్య కొలిక్కి రావచ్చు. చర్చల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంసిద్ధత సిద్దంగా ఉండడంతో ఇరువురిలోనూ సమస్యల పరిష్కారానికి నిజాయితీ కనిపిస్తోంది. చంద్రబాబు సిఎం అయినప్పుడు కెసిఆర్ తెలంగాణలో సిఎంగా ఉండడంతో ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు కాదుకదా.. చంద్రబాబుపై కెసిఆర్‌కు ఓ రకమైన శతృత్వం ఉండేది. తాజాగా ఇరు ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత వైషమ్యాలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే కాకుండా సోదరులైన ప్రజల మధ్య కూడా స్నేహ సంబంధాలు కొనసాగాలన్న ఆకాంక్ష కూడా ఉంది. కాబట్టి పట్టువిడుపులతో ఇద్దరూ ప్రయత్నిస్తే ఈ ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలు పరిష్కారం కాకున్నా, మున్ముందు దారి ఏర్పడగలదు.ఎంతటి జటిల సమస్యలనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. ఉమ్మడి సంస్థల విభజన, ఆస్తుల పంపకాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వాల స్థాయిలో ఉన్నవి మాత్రమే. వీటిని చర్చించి, పట్టువిడుపులతో సాగితే సమస్యలకు పరిష్కారం లభించగలదు. అలాగే అంతర్ రాష్ట్ర జల వివాదాలు కూడా చర్చించుకుంటే ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయి. గతంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఇరువురూ పలుమార్లు సమావేశ మైనా జల జగడాల గురించి గాని, ఇతర అపరిష్కృత సమస్యలు గాని చర్చ చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడం ద్వారా కృష్ణా, గోదావరి జలాల పంపిణీని ఓ స్థాయికి తీసుకుని రాగలరు. గత పదేళ్లుగా కేసీఆర్ అమలు జరిపిన భావోద్వేగ విధానాల ఫలితంగా జరిగిన నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ చేపట్టిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పదేళ్లు గడచిపోయినా ఇంతవరకు బయటికి రాలేదు. తిరిగి మరో ట్రిబ్యునల్ ఏర్పడింది. ఇది ఎంత కాలం తీసుకొంటుందో ఎవరూ చెప్పలేరు. అప్పటి వరకు అన్నదమ్ముల్లా ఉన్న తెలుగు మధ్య జలజగడాలు కొనసాగవలసిందేనా అన్నది ఆలోచించాలి. సమస్యలు పరిస్కారం కాకపోవడం వల్ల ఈ పదేళ్ల కాలంలో అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ తీవ్రంగా నష్టపోయాయి. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల గోదావరి, కృష్ణా జలాలు సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయి. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పరం ఇచ్చిపుచ్చు కునే ధోరణిలో సాగాలి. ఎవరు ఎక్కువ..ఎవరు తక్కువ అన్న చర్చ రాకుండా చూసుకోవాలి. మొత్తంగా ప్రజలకు మేలు జరగాలి. ఇరు రాష్ట్రాలు ఆర్థికంగా బలపడాలి. అప్పుడే విభజనకు అర్థం ఉంటుంది. ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడే అవకాశం వస్తుంది.

# కృష్ణా,గోదావరి జలాలపై అధ్యయనం చేయాలి

**వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా చూడాలి**

**అప్పుడూ ఇరు తెలుగు రాష్ట్రాలకు ప్రయజనం**

విజయవాడ,జూలై7 అక్షరంన్యూస్)

ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న అతిపెద్ద సమస్యల జల వివాదం. జలాల పంపిణీపై స్పష్టత లేకుండా పోయింది. కేంద్రం కూడా నాన్చివేత ధోరణి అవలంబించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యులన్ కూడా ఎటూ తేల్చలేదు. దీంతో రాయలసమీా, దక్షిణ తెలంగాణ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కృష్ణా జలాల అంశంలో దక్షిణ తెలంగాణ, రాయలసీమ వాసుల పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు బాగా పడి కృష్ణమ్మ పొంగుతున్నా వాటిని ఉపయోగించుకనే పరిస్థితి లేకుండా పోయింది. వృధా నీటిని సముద్రంలోకి పంపడం ద్వారా నోరెళ్లబెడుతున్నాము. జల జగడాలకు సంబంధించి ఇరువురు సిఎంలు ముందుగా ఈ అంశం పరిగణనలోకి తీసుకోవాలి. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోనూ, రాయలసీమలోనూ పెండింగ్ ప్రాజెక్టులు గాని కొత్త ప్రాజెక్టులు గాని పట్టాలెక్కాలంటే ట్రిబ్యునల్ తీర్పులతో ఇప్పట్లో సాధ్యం కాదు, ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో రాజీపడి వ్యవహరిస్తేనే అది సాధ్యమవుతుంది. వాస్తవంలో నీటి లభ్యత ఎంత అనేది ముందుగా అంచనాకు రావాలి. నీటి లభ్యత ఎక్కువగా ఉన్నపుడు లేక తక్కువగా ఉన్నపుడు ఆ మేరకు ఇరు రాష్ట్రఉల వాడుకోవాలన్న ప్రతిపాదనలు సిద్దం చేసుకోవాలి. అప్పుడే గొంతెండిపోతున్న దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజలతో పాటు నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమకు నీటి సమస్య తీరగలదు. పాలమూరులో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపుల్లో బ్రేక్ పడింది. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలిసినపుడు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కోరారు. నీటి కేటాయింపులు జరిగితే తప్ప ఆ ప్రాజెక్టు ముందుకు సాగదు. ఆంధ్రప్రదేశ్ సహకరిస్తే గాని ఇది సాధ్యం కాదు. మరోవైపు ఆంధప్రదేశ్‌కు చెందిన కెసి కెనాల్‌కు నీటి కేటాయింపులు ఉన్నాయి. 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు గల ఈ పథకానికి కేవలం 1.25 టియంసిలు నీటి సామర్థ్యం గల సుంకేసుల బ్యారేజీ ఒక్కటే దిక్కు. 20 టియంసిల



సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలంటే తెలంగాణ భూభాగం లో ముంపు వస్తుంది. తెలంగాణ అనుమతి ఇస్తేనే ముందుకు సాగుతుంది. రెండు రాష్ట్రాలకు ఉపకరించే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగాలన్నా తెలంగాణ ఆమోదం తప్పనిసరి. ఇలా పరస్పరం పీటముడి వేసుకున్న సమస్యలు ఇందులో ఉన్నాయి. శ్రీశైలం జలాశయానికి 2040 టియంసిల జలాలు వస్తే, 1330 టియంసిల నీళ్లు సముద్రం పాలయ్యాయి. రెండు రాష్ట్రాలు సఖ్యతగా ఉండివుంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు నికర జలాలు 811 టియంసిలు పోగా, క్యారీ ఓవర్ కింద అనుమతించిన 150 టియంసిలు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిల్వ చేసుకొని ఉండవచ్చు. అదే జరిగివుంటే 2024 వేసవిలో హైదరాబాద్ జంటనగరాల తాగునీటి కోసం సాగర్ నుండి ఎత్తిపోతలు తప్పేవి. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఈ సంక్షోభం కొనసాగకుండా తెరదించవలసిన కర్తవ్యం ముఖ్యమంత్రులుగా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మీద ఉంది. రాజకీయ ప్రయోజనాలు విస్మరించి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరితేనే ప్రయోజనం ఉంటుంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుతో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదన ఉంది. అయితే ఈ అన్యాయం బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి వాటాలు పంచినపుడు జరిగిందనే అంశం విస్మరించ కూడదు. రాయలసీమ వాసులు తమకూ అన్యాయం జరిగిందనే భావనతో ఉన్నారు. బచావత్ ట్రిబ్యునల్ కూడా 1969కి నిర్మింపబడిన లేక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణా జలాలను బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేసింది. తదుపరి 2004లో వచ్చిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ పంపిణీ చేసి, వినియోగంలో ఉన్న నీటి కేటాయింపుల జోలికి వెళ్లలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎలాంటి తీర్పు ఇస్తుందో తెలియదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ మరొక 448 టియంసిల నికర మిగులు జలాలు బేసిన్ మొత్తం మీద ఉంటాయని అంచనా వేసింది. సుప్రీంకోర్టు స్టేతో ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలుకు రావచ్చు. అదే జరిగితే కృష్ణలో మరొక 285 టియంసిల నీళ్లను ఎగువ రాష్ట్రాలు తన్నుకుపోతాయి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఏకంగా 170 టియంసిలు కేటాయించింది. పైగా ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెంచుకొనే వెసులుబాటు కల్పించింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నికరంగా దక్కేది కేవలం 38 టియంసిలు మాత్రమే. కాగా విద్యుదుత్పత్తి పేర మహారాష్ట్ర పశ్చిమ కనుమల నుండి ఎంత నీరు సముద్రం పాలు చేస్తోందో గణాంకాలు లేవు. ఈ కారణంగా ముందుగా గోదావరి, కృష్ణా జలాలలను అవసరం మేరకు ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచన చేయాలి. దీనివల్ల ఇరు ప్రాంతాల ప్రజలకు మేలు జరగగలదు.

## బిజెపి కొత్త అధ్యక్షుడి కోసం కసరత్తు !

- కొలిక్కి రాని ఎంపిక వ్యవహారం
- ఎవరికి వారే తీవ్రంగా ప్రయత్నాలు




హైదరాబాద్,జూలై7 అక్షరంన్యూస్)

బీజేపీ మూల సిద్దాంతాలకు భిన్నంగా భారత రాజకీయాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో మోడీ ద్వయం ఎప్పటికప్పుడు అవసరమైన ఎత్తులు వేస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఆకర్శితులు అయ్యేలా చేసుకోగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టగలిగే సమర్థులను వెదుకుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ఎంపిక జరగాల్సి ఉంది. ఎపిలో ఎంపిగా పురందేశ్వరి గెలుపొంది నందున ఆమెకు ఏదైనా కీలక పదవి అప్పగించే పరిస్థితి ఉందని అంటున్నారు. అలా జరిగితే ఇరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల అసవరం ఏర్పడుతుంది. లేకుంటే తెలంగాణకు మాత్రం నియామకం తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కొత్త అధ్యక్షుల నియామకం కేవలం ఆషామాషీగా చూడడం లేదు. బండి సంజయ్ అధ్యక్షుడిగా వచ్చిన తరవాతనే బిజెపి క్షేత్రస్థాయిలో వేళ్లూనుకుంది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంలో బండి సంజయ్ పడ్డ కష్టం మరెవరూ గతంలో పడివుండరు. ఎపిలో సోము వీర్రాజు కూడా కొంత దూకుడు ప్రభావం కలసి వచ్చింది. ఈ ఇద్దరినీ మార్చాక ఇప్పుడు మళ్లీ కొత్తవారిని తీసుకోక తప్పడం లేదు. తెలంగాణలో కవితకు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా బండి సంజయ్ తెగించి పోరాడాడు. ఎన్నికల సమయంలో పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని కాకుండా గతంలో పనిచేసిన కిషన్ రెడ్డిన నియమించడంలో ఔచిత్యం ఏమీ లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చూసేలా బిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి అవగాహన జరిగిందన్న ప్రచారం సాగింది. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారనే ప్రచారం బండి సంజయ్ బాగా ముందుకు తీసుకుని వెళ్లారు. గ్రామాల్లో కూడా కమలదళం జెండాలు ఎగిరాయి. బండిని తప్పించరని భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనల తరవాత కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. ఆయన కేంద్రమంత్రి కావడంతో ఇప్పుడు మరోమారు కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే బిజెపిలో పోటీ బాగా ఉంది. డికె అరుణ, దర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రామచంద్రరావు తదితరులంతా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా చీల్చడమో, లొంగదీసుకోవడమో చేయగలిగిన శక్తి మోదీకి ఉన్నదని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎందుకంటే దేశంలో మోడీ మార్క్ రాజకీయాలు చూస్తుంటే నిజమే కావచ్చన్న అభిప్రాయం కలగక మానదు. తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు రావడం, బిఆర్ఎస్ క్రమంగా బలహీన పడడంతో ఇప్పుడు సమర్థుడైన వ్యక్తిని అధ్యక్షుడిని చేయాల్సి ఉంది. అందుకే బిజెపి ఆచాఇతూచి అడుగులు వేస్తోంది.

## బ్రిటన్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

**ఘన విజయం దిశగా కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ**

**ఓటమిని అంగీకరిస్తూ..అపజయాన్ని ఒప్పకున్న సునాక్**

లండన్,జూలై7(అక్షరంన్యూస్)

బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతున్నది. ఎగ్జిట్‌పోల్స్‌ను నిజం

చేస్తూ 14 ఏండ్లపాటు అధికారం చెలాయించిన కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖరారైంది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఘన విజయం దిశగా దూసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు.ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తన మద్దతుదారులను ఉద్దేశించి సునాక్ ప్రసంగించారు. 'బ్రిటన్ ప్రజలు నిర్ణయాత్మకమైన తీర్పును ఇచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించింది. ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నా. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది. ప్రజల తీర్పును గౌరవిస్తూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నా. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు క్షమాపణలు కోరుతున్నా' అని సునాక్ తెలిపారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీ 341 సీట్లకు పైగా విజయం సాధించింది. ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ గెలుపొందారు. ఇక అధ్యక్షుడు రిషి సునాక్ (ఖీతిబరతి ÷ూబీనిజీ) పార్టీ 75 స్థానాలకే పరిమితమైంది. కాగా, ముందస్తు అంచనాలు లేబర్‌పార్టీ 410 స్థానాలు గెలుస్తుందని, కన్జర్వేటివ్ పార్టీ 131 సీట్లకే పరిమితమవుతుందని తెలిపాయి. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటులో అధికారం చేపట్టడానికి 326 సీట్లు కావాల్సి ఉంటుంది. బ్రిటన్ కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. దాదాపు 4.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఈసారి 2019తో పోలిస్తే తక్కువ పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో అది 67 శాతంగా ఉన్నది. కాగా, భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు దూరపు బంధువు ఉదయ్ నాగరాజు, బ్రిటన్ ఎంపీ ఎన్నికల్లో నిలబడ్డారు. కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు, ఆయన కుటుంబ సభ్యులు కొన్నేండ్ల క్రితం బ్రిటన్‌లో స్థిరపడ్డారు. ఆయన లేబర్ పార్టీ తరఫున ఉత్తర బెడ్‌ఫోర్డ్‌ర్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. 45 ఏండ్ల ఉదయ్ నాగరాజ్ తన గెలుపుపట్ల విశ్వాసం వ్యక్తం చేశారు.

# అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం

- మౌలిక సదుపాయల కల్పనకు పెద్దపీట....
- నియోజకవర్గం అభివృద్ధికి కృషి....
- శ్రీ సాయినగర్ కమ్యూనిటి హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి.



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

మౌలిక సదుపాయల కల్పన,అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి,

మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ఆదివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ....బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచిగా నిలించిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్,ఫ్లై ఓవర్లు, ఐటి, ఫార్మ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. మిషన్ భగీరథ ద్వారా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గడపకు మంచి నీరు అందించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చరాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బాలరాజు, వెంకన్న,శ్రీనివాస్, కిరణ్,మల్లం వెంకటేష్ గౌడ్,సాయినగర్ అస్సోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను పట్టించుకోని సీఎం



హైదరాబాద్,జూలై7 అక్షరంన్యూస్)

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ గత ఏడు నెలలుగా ప్రదక్షిణాలు చేస్తున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య విమర్శించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలలుగా ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదని ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయటం లేదని ఆరోపించారు. వ్యవసాయ పనులు ప్రారంభమయిన నేటి వరకు పెట్టుబడి సాయం అందలేదని, పంటలకు బోనస్ లు అందివ్వటం లేదని, రైతులకు రెండు లక్షల ఒకేసారి రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. సకాలంలో వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్నప్పట్టికి, ఇరవై నాలుగు గంటల విద్యుత్ వ్యవసాయానికి అందటంలేదని అయినప్పట్టికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల అయిలయ్య, కొలను వెంకటేష్, బత్తుల నర్సింహ్మాగౌడ్, కోయగూర నర్సింహ్మా, నాతి శ్రీను, సాయి పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథుడికి ప్రత్యేక పూజలు



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్ చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలోని శ్రీక్రిష్ణా ఆలయంలో జగన్నాధ రథ యాత్ర సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పామనగుళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథుడికి ప్రత్యేక పూజలతో పాటు హోమంలను భక్తులు చేశారు. ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాద వితరణను అందజేశారు. అనంతరం భజన కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు.

## గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు.



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

చిట్యాల మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ముప్పయివ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిట్యాలలో ఆ సంఘం జిల్లా నాయకుడు ఎరసాని గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం జెండాను ఆ సంఘం నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, గుండ్రాంపల్లి గ్రామంలో ఆ సంఘం జిల్లా నాయకులు బుస్సు శంకర్ మాదిగ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పలు పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఆ సంఘం నాయకులు నిర్వహించుకున్నారు. చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో నోముల పురుషోత్తం, బుస్సు శంకర్. గంగాపురం లింగస్వామి, కర్రె లింగస్వామి, పాల శ్రీను, పోలిమెర దశరథ, నందిపాటి సురేష్, గుండ్రాంపల్లిలో జరిగిన కార్యక్రమంలో బుస్సు మధుసూధన్, అంబాల ప్రవీణ్, బుస్సు వరప్రసాద్, నర్సింహ్మా, సాయిలు, శంకర్, శ్రీకాంత్, లింగస్వామి పాల్గొన్నారు.

## అనాధ అయినాజోష్ణకు ఆర్థిక సహాయం అందజేత



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

హుజూర్నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ అనిల్ కుమార్ఆపదలో ఉన్న అమ్మాయికి ఆపన్నాస్తం ఆపదలో ఉన్న అమ్మాయికి డాక్టర్ ఇనుకుర్తి అనిల్ కుమార్, కుమార్తె ఇనుకుర్తి హాసిని లు ఆదివారం ఆపన్న హస్తాం అందించారు. పట్టణానికి చెందిన ఉదారి జ్యోత్స్న తల్లిదండ్రులను కోల్పోయి వృద్ధురాలు నానమ్మ సంరక్షణలో ఉండగా విషయం తెలుసుకున్న డాక్టర్ ఇనుకుర్తి అనిల్ కుమార్, కూతురు ఇనుకుర్తి హాసిని లు తమవంతుగా రూపాయలు 5000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో జ్యోత్స్న కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అండగా ఉంటామన్నారు. డాక్టర్ ఇనుకుర్తి అనిల్ కుమార్ మిత్ర బృందం ద్వారా ఆర్థిక సహాయంతో పాటు సంరక్షణ బాధ్యతలు చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న అమ్మాయికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన తండ్రి కూతురు అనిల్ కుమార్ హాసినిలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో పిల్లలమర్రి శ్రీనివాసరావు,కోలా నాగేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపులో బీసీలదే కీలక పాత్ర

**జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్**



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి బీసీల పాత్ర కీలకమని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు.ఆదివారం సత్తుపల్లి లోనే జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సగానికి పైగా (56 శాతం) బీసీ జనాభా ఉన్నారని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసిననాడు మాత్రమే అన్ని రంగాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కులాల వారీగా జనాభా లెక్కలు తీసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి పోవాలని విజ్ఞప్తి చేశారుగత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలపై వివక్ష చూపిందని దాని కారణంగానే యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలంతా కలిసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ పార్టీ యొక్క విధానాల అవలంబించకుండా ఈ రాష్ట్రంలో అగ్ర భాగాన ఉన్నటువంటి బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల్లి శ్రీనివాస్, యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మరీదు ప్రసాద్, పెనుబల్లి మండల అధ్యక్షులు కరి కమలాకర్, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు వీరువాడ నాగభూషణం జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను, నియోజకవర్గ గౌరవ సలహాదారులు కంకటి రాములు, మామిళ్ళసత్యనారాయణ, యువజన సంఘం నాయకులు , అమిద్, మురళి రామకృష్ణ, శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.జ

## ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం

**- రైతు కుటుంబానికి న్యాయం చేయాలని,నిందితులను కఠినంగా శిక్షించాలని కోరిన బి.ఆర్.ఎస్ నాయకులు**







హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

ఖమ్మం జిల్లా ,చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని, మృతిని కుటుంబానికి సత్వరమే న్యాయం చేయాలని, ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం ఆదివారం వినతి పత్రాన్ని అందజేసింది.

అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యంగా ఉండాలని,పార్టీ అండగా ఉంటుందన్నారు.రైతు కుటుంబాని పరామర్శించిన వారిలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

## అమలుకు నోచుకోని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు...మహేందర్

సిపిఎం పార్టీ అంబర్పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో బస్తీబాట..

హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్



స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అంబర్పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వీకర్ సెక్షన్ కాలనీ, బతుకమ్మ కుంట, గంగాబౌలి, మల్లన్నగుడి తదితర ప్రాంతాల్లో తిరిగి బస్తీ సమస్యలు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తయిన ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదని, మహిళలకు ఆర్టీసీ ఫ్రీ బస్ మినహాయిస్తే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఆర్థిక సహకారం, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ 500, కళ్యాణ లక్ష్మి,వృద్ధులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ ఏవి అమలు చేయలేదని అన్నారు.వీటితోపాటు బస్తీలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని,డ్రైనేజ్,త్రాగునీరు,వీధిలైట్లు రోడ్ల సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మురికి వాడలో చిన్న చిన్న రోడ్లు ఇండ్లు ఉండడంతో ఫంక్షన్ చేసుకోవాలంటే కమ్యూనిటీ హాల్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సిపిఎం పార్టీ నాయకుల బృందానికి కాలనీ వాసులు సమస్యలు వెళ్లబోసుకున్నారు. అనేక సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్ కార్డు లింక్ చేయడంతో రేషన్ కార్డు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, గృహలక్ష్మి పతం కింద ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు వాటి మీద వి ది. వి ద.ా ఎా ల ు రూపొందించలేదని, వేల మంది దరఖాస్తు చేసుకొని ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అంబర్పేట జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి. సుబ్బారావు నాయకులు శ్రీనివాస్, మల్లికార్జున్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# 30 సం.రాల ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాకారం....?

- మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మురళి
- -ఏబిసిడి వర్గీకరణకు సీఎం మోడీ ఆమోదం...?



హైదరాబాద్,జూలై 7( అక్షరంన్యూస్ ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ కోసం, గత 30 సంవత్సరాల నుండి, ఎడతెరిపి లేని పోరాటాలు చేస్తున్నామని మెదక్ జిల్లా మోహజన సంస్థల పార్టీ జిల్లా అధ్యక్షుడు మురళి మాట్లాడారు. ఆదివారం శంకరంపేట మరియు ఖాజాపూర్ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిష్కరణ దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఆవిష్కరణ తో పతాక వందనం చేసిన అనంతరం మురళి మాట్లాడారు. ఎన్నికల కంటే ముందే తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ మరియు ఇతర రాష్ట్రాల నాయకులకు భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి వర్గీకరణ కోసం ఆమోదం తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుప్రీమ్ కోర్టులో మాదిగల వర్గీకరణ కోసం న్యాయవాదుల వాదనలు కూడా జరిగాయని, తీర్పును రిజర్వులో ఉంచారని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మురళి గుర్తు చేశారు. సుప్రీం కోర్టు బెంచ్ లో న్యాయవాదుల వాదనలు జరుగుచున్నప్పుడు మెదక్ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్ దామోదర్ రాజ నరసింహులు కూడా హాజరయ్యారని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మురళి తెలిపారు. ఏది ఏమైనా 30 సంవత్సరాల మాదిగల కల ను, ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో, బిజెపి ఇచ్చిన హామీ ప్రకారం, ప్రధానమంత్రి మోడీ పరిష్కరించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు కోర్టులోను, మరోవైపు భారత దేశ పరి-పాలకుల హామీల మధ్య, ఏ.బి.సి.డి. వర్గీకరణ అంశం చివరి దశలో ఉన్నదని రాష్ట్ర నాయకుడు మురళి తెలిపారు. మాదిగల సాంస్కృతిక దండోరా సదస్సు ఆదివారం 11 గంటల నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని "రవీంద్ర భారతి" నిర్వహిస్తున్నట్లు, ఆ సభకు వేల మంది మాదిగలు హాజరవుతారని మెదక్ జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు మురళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖాజాపూర్ మరియు శంకరంపేట పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధ్యానం మీద దృష్టి పెట్టండి

కొంపెల్లి లతా రమేష్





హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

ప్రజలందరు మాంసాహారాన్ని మాని ధ్యానం మీద దృష్టి పెట్టాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆదివారం పిఎస్ ఎస్ఎం మందమర్రి వారి ఆధ్వర్యంలో శాకాహార ప్రచార కర పత్రాలను ఇంటింటికి పంచుతూ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా కొంపల్లి లత రమేష్ మాట్లాడుతూ మాంసాహారం తీసుకోవడం వలన మనిషి అనేక రోగాల బారిన పడుతున్నారని గుండెపోటు లాంటి భయంకరమైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు మాంసాహారాన్ని తినడం మానేసి శాకాహార ఆహారాలను మాత్రమే స్వీకరించాలని అప్పుడే మానవులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ప్రతి ఒక్కరు ధ్యానం, యోగ నేర్చుకోవాలని అల చేయడం వల్ల అన్ని రోగాలు సంపూర్ణంగా నయమవుతాయని తెలిపారు, ఆసనాలు వేయడం వల్ల శరీరంలో రోగాలు పారిపోతాయని సూచించారు, ప్రతి ఒక్కరూ ధ్యానం యోగాను అలవాటు చేసుకోవాలని రోజువారి కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సాయంత్రం ధ్యానం యోగాసనాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పిఎస్, ఎస్ఎం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భాస్కర రాజు, నరేందర్,ఉపేందర్ గౌడ్, ఏ మల్లేష్,గాండ్ల రవి, శ్రీనివాస్,ఆంజనేయులు, తిరుపతి,వాసుదేవ్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగతులైన బిజెపి పార్టీ ఎల్.కే. అద్వాణి

శంకరంపేట బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి పోగుల రాజు



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్ లిభారతీయ జనతా పార్టీ భీష్మ పితామహులు, మాజీ కేంద్ర హెూం మంత్రివర్యులు లాల్ కృష్ణ అద్వానీ ఆదివారం సాయంత్రం రోజు పరమపదించినారని తెలుపుటకు చింతిస్తూన్నానని చిన్న శంకరం పేట బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు తెలిపారు. భారత దేశంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి తర్వాత వాటిని రథయాత్రలతో మహెూన్నత స్థాయికి అభివృద్ధి పథంలోనికి తీసుకువచ్చిన మహాయోధుడని బిజెపి మండల అధ్యక్షుడు రాజు తెలిపారు. లాల్ కృష్ణ అద్వానీ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన వెంటనే పాకిస్తాన్ నుండి భారతదేశానికి తిరిగి వచ్చారు. ఎల్.కే.అద్వానీ మృతి పట్ల, చిన్న శంకరం పేట మండలంలోని అన్ని గ్రామాలలో, పార్టీ నాయకులు ఎక్కడివారక్కడ అధ్వానికి, అశ్రునివాళులర్పిస్తూ,అద్వానీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, ప్రార్థిస్తూన్నామని, వారికి వైకుంఠపాప్తి కలగాలని, బిజెపి మండల అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు తెలిపారు.

## రక్త దాతను అభినందించిన స్నేహా మిత్ర యువజన సంఘం సభ్యులు

హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్



జగిత్యాల జిల్లా ధర్మపురిమండలం నేరెళ్ల గ్రామంలో స్నేహమిత్ర యూత్ ఆధ్వర్యంలో శాశ్వత రక్త ధాత అయిన దావనపెల్లి మధుకర్ కు 49 సార్లు రక్త దానం చేసి అత్యవసర సమయాలలో ఎంతో మందికి రక్త దానం చేస్తూ చేపిస్తునందుకు స్నేహమిత్ర యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది జాజాల రమేష్ సన్మానించారు ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతు యువత సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు నాయకులు జంగిలి తిరుపతి పురంశెట్టి సుధాకర్ పురంశెట్టి మల్లేశం వేముల రవి కరువత్తుల నాగరాజు ఉడుత గంగన్న దావనపెల్లి గంగన్న ఇదునూరి శేఖర్ జంగిలి సుభాష్ రాజరాపు నాగేందర్ ఓజ్జల సురేష్ పోలస శ్రీకాంత్ విజయ్ బిన్నవేని లింగన్న ఓరగంటి ఇంధన్న యూత్ సభ్యులు గ్రామస్థులు పాలుగోన్నారు

# ఆర్టిఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ పై తప్పుడు ఆరోపణలు

**దుష్ప్రచారం చేస్తున్న వారిపే మూల్యం చెల్లించక తప్పదు ,**

**లీగల్ నోటీస్ పంపిస్తాం గిరిజన సంఘాలు .**



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

తెలంగాణ ఉద్యమకారుడు శంకర్ నాయక్ విద్యార్థి నాయకుడి నుంచి దశలవారీగా స్వయంకృషితో ఎదిగిన ఎదుగుదలను చూసి ఓర్వలేక సంబంధంలేని రైతుల ముసుగులో ఆరోపణలు చేస్తున్నారనిదళిత, గిరిజన జేఏసీ నేతలు.

గుగులోత్ సురేష్ నాయక్,మట్టి ప్రసాద్, మట్టే గురుముర్తి. అన్నారు తెలంగాణ ఉద్యమకారులు బడుగు, బలహీన వర్గాల నాయకుడు తెలంగాణ రాష్ట్రం మొదటి గిరిజన ఆర్టిఐ కమిషనర్ డాక్టర్ గూగులోత్ శంకర్ నాయక్ పై కొందరు అనుచిత వాక్యాలు చేసి ఆసత్య ప్రచారాలు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని దళిత , గిరిజన సంఘాల జేఏసీ నాయకులు అన్నారు . ఖమ్మం లోని మమిళ్ళగూడేం ప్రెస్ క్లబ్ లో దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గూగులోత్ సురేష్ నాయక్,దళిత సంఘ కన్వీనర్ మట్టే గురుముర్తి, బహుజన మూక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్ మాట్లాడుతూ నీరుపెద గిరిజన కుటుంబంలో జన్మించిన గూగులోత్ శంకర్ నాయక్ అంచలంచేలుగా ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యాసం చేసి తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోని అత్యున్నత పదవి అయిన ఆర్టిఐ కమిషనర్ గా ఎదిగారని అలాంటి నాయకులపై ఆరొచ్చిత వాక్యాలు ఆరోపణలు చేసి తన యొక్క వ్యక్తిత్వాన్ని దిగజారే విధంగా కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని ఇట్టీ ఆరోపణలపై వాస్తవం లేదని తీవ్రంగా ఖండించారు. ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని న్యాయబద్ధంగా పోరాడి గెలుపొందాలి తప్ప ఇతరులపై అసత్య ప్రచారాలు చేసి ఇతరుల యొక్క వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా దుష్ప్రచారాలు చేయొద్దని తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాగే శంకర్ నాయక్ మాజీ ఆర్టిఐ కమిషనర్ అని పదేపదే ప్రస్తావిస్తూ సంబంధం లేని విషయాల్లో వారి పేర్లను వాడుకొని వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అలాగే పరువు ప్రతిష్టలను దిగజార్చే విధంగా పని చేస్తున్న వారికి లీగల్ నోటీసులు పంపిస్తామని మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. కారేపల్లి సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొంతమంది వారి స్వలాభం కోసం రైతులను ఊసిగలిపి శంకర్ నాయక్ పై అనుచిత వాక్యాలు చేస్తు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. గతంలో కూడా పదేపదే శంకర్ నాయక్ కి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది కూడా అందరికీ తెలిసిందే కేవలం స్వార్థం కోసం సమస్యను జటిలంగా సృష్టించి లేనిపోని నిందలు వేయడానికి కుట్రకు పాల్పడుతున్నారు భవిష్యత్తులో శంకర్ నాయక్ కి వారి కుటుంబ సభ్యులకు ఏమి జరిగినా ఆరోపణలు చేయించే వారే బాధ్యులు ఇది మీడియా ముఖంగా తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా సంఘటన జరిగిన ప్రదేశంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ ఈ సంఘటన సంబంధించిన విషయంలో శంకర్ నాయక్ పేరు మీద ఎటువంటి భూమి పత్రాలు లేవనీ . వారి కుటుంబ సభ్యులు భూములను కొనుగోలు చేశారు. భూములు కొనుగోలు చేసి నగదు లావాదేవీలు రూల్స్ ప్రకారం బ్యాంకులో లీగల్ గా డీడీ కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనీ. న్యాయపరంగా రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ఆ భూమిలో పామాయిల్ మొక్కలు నాటారు. గిరి వికాస్ పథకం కింద బోర్లు కూడా వేయించుకున్నారనీ. అమ్మిన రైతులే పొలం చుట్టూ హద్దులు కూడా పెట్టారు. హద్దులు పెట్టిన సంవత్సరం తర్వాత తిరిగి ఒక వ్యక్తి దౌర్జన్యంగా భూమి మీదకు వచ్చి పామాయిల్ చెట్లను పీకడం, రోడ్డు తవ్వి పొలానికి బాట లేకుండా చేయడం, హార్వెస్టర్ తీసుకొచ్చి అడ్డు పడడం ఇలాంటి ఎన్నో సంఘటనలు చేశారు. ప్రస్తుతం ఇదే తరహాలో కావాలనే మరీ మరీ హైడ్రామా చేసి మందు తాగినట్టు నటించి శంకర్ నాయక్ పై తీవ్రమైన ఆరోపణలు చేసి శంకర్ నాయక్ ను బదనాం చేయడానికి పనిగట్టుకొని అతని వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు.శంకర్ నాయక్ వద్ద నుండి ఆర్థికంగా స్వలాభం పొందాలనీ ఒక వ్యక్తి ఆశిస్తున్నారనీ తాగీనట్టు హైడ్రామాలు ఆడుతూ శంకర్ నాయక్ ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఈ దుష్ప్రచారాన్ని నమ్మొద్దనీ స్థానిక, జిల్లా ప్రజలు నిజాలను తెలుసుకోవాలని అన్నారు. ఏది ప్రచారం చేసిన ఇరు వర్గాల అభిప్రాయాలు తీసుకొని నిజ నిజాలు బయటపెట్టాలి ఈ ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు కోర్టులు న్యాయస్థానాలు ఉన్నాయి. న్యాయస్థానాల ఆదేశాల మేరకే ఇప్పటివరకు ముందుకు నడుస్తున్నారు

కారేపల్లి సింగరేణి మండలం లోని భూములు ఏజెన్సీ పరిధిలోకి వస్తాయి. ఏజెన్సీ అనగా 1/70 యాక్ట్ ప్రకారం భూములు కేవలం గిరిజనులకు మాత్రమే సొంతం. గిరిజనేతురుల నుండి గిరిజనులు కొనుగోలు చేయవచ్చు. కానీ గిరిజనుల నుండి గిరిజనేతరులు కొనుగోలు చేయరాదు. కొనుగోలు చేసిన లేదా వారసత్వంగా వచ్చిన సరే గిరిజనేతరులకు ప్రభుత్వం నుండి పట్టా అనేది జారీ చేయకుడదు. ఇట్టీ శంకర్ నాయక్ పై జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన తీవ్రంగా ఖండించారు.

ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం జరిగితే గిరిజన సమాజం గుణపాఠం చెప్తాం అని చెప్తూ శంకర్ నాయక్ కి గిరిజన దళిత సమాజం విద్యార్థి యువత అందరం అండగా ఉంటాం అని తెలియజేస్తున్నాం

ఈ ఘటనలో మొన్న జరిగిన సంఘటనను కొంతమంది దుష్టశక్తులు పనిగట్టుకొని ఆయనకు ఏదో ఒకటి చేసి ఆ నిందలు శంకర్ నాయక్ మీద వేయాలని కుట్ర పన్నుతున్నారు మీడియా ముఖంగా అధికారులకు ప్రజలకు నిజానిజాలు తెలియజేస్తున్నాం

ఈ సంఘటన స్థలంలో శంకర్ నాయక్ లేదు అలాగే శంకర్ నాయక్ పేరు లేదు ఈ గొడవకు సంబంధించిన టైటిల్ బుక్ గాని రిజిస్ట్రేషన్ గానీ భూమి గానీ శంకర్ నాయక్ పేరు లేదు శంకర్ నాయక్ మీద పడి ఇష్టం వచ్చినట్టు మాట్లాడతామంటే ఊరుకునేదే లేదు ఇది మా హెచ్చరిక కనీసం వాస్తవాలు నిజ నిజాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేయటం సబబు కాదని వారన్నారు.

## ఇండ్లలో పని చేసే నిరుపేద మహిళా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి... డిజె ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్

ఇండ్లలో పనిచేసే మహిళా కార్మికులను ప్రభుత్వం గుర్తించి వారిని అన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిజేఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బొజ్జ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన ఆదివారం నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో (డీజేఎస్) దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లలో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలని బొజ్జ రమేష్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను కార్మికులుగా గుర్తించాలని, డిమాండ్ చేశారు. మహిళలు పని ప్రదేశంలో అనేక రకాల వివక్షకు చిదరింపులకు గురవుతున్నారని వాపోయారు.ఇంటి పని చేసే మహిళలను కార్మికులుగా గుర్తించి హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వారికి సామాజిక భద్రత రక్షణ కల్పించాలని కోరారు. మహిళలపై మానసిక శరీరక వేధింపులు అత్యాచారాలు నివారించాలన్నారు.. పనికి తగ్గ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ, గోవా, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్, కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, ఇప్పల పరమేశ్వర్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్ సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంతంగి గ్రామ ఎంపీటీసీ ప్రజా ప్రతినిధిగా పనిచేసి పదవీ విరమణ పొందిన బోయ ఇందిర సంజీవ ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా చినుకాని శివప్రసాద్ మాట్లాడుతూ పంతంగి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఐదు సంవత్సరాలు పాల్గొని తన వంతు కర్తవ్యం గా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి ఎంపీటీసీగా పదవి విరమణ పొందిన బోయ ఇందిర సంజీవ ని స్థానిక చౌటుప్పల్ మండల కేంద్రంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగినదని. మునుముందు పదవి లేకపోయినా గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలని నిత్యం ప్రజలతోటి మమీకమై వాళ్ళ అభివృద్ధికి తోడ్పాటు అందియాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో బండ శేఖర్, బొంగు రాజశేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయాల్లో వైయస్ జయంతి వేడుకలు.



హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఖమ్మం, కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ క్యాంప్ కార్యాలయల ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# తెలుగు రాష్ట్రాల సమస్యలపై సత్వరం స్పందించాలి

హైదరాబాద్, జూలై 07 (అక్షరంన్యూస్)

పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అయినా పూర్తి మెజార్టీతో బిజెపికి ఉండడంతో గత పదేళ్లుగా బిజెపి చెప్పిన విధంగానే ప్రభుత్వం నడిచింది. ఇంతకాలం దాని మాటే సాగుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది పైచేయిగా ఉంది. ఈ క్రమంలో బడ్జెట్‌కు ముందు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు ప్రధాని మోడీ సహా, కేంద్రమంత్రులను కలిశారు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. విభజన సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. తెలంగాణ పరిస్థితి ఎలా ఉన్నా ఎపి సిఎం చంద్రబాబు మాటకు విలువ ఇస్తారా లేదా అన్నది చూడాలి. నష్టపోయిన ఎపిని ఆదుకోవాలని చంద్రబాబు అభ్యర్థిం చారు. గత రెండ్రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన చంద్రబాబు ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్, నడ్డా తదితరులను కలిసి ఎపికి ఇతోధిక సాయం అందించాలని కోరారు. ఇదే తరహాలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలిసి విన్నవించారు. ఇలాంటి విషయాల్లో ఇక దాటవేత ధోరణులు పనికిరాదు. నేరుగ ఆసాయం అందించాలి. ఇరు తెలుగు రాష్ట్రాల పురోగతికి తోడ్పడాలి. ఇంతుకుముందు మిత్రపక్షాలుగా ఉన్న కొన్ని పార్టీలు కేవలం నామమాత్రంగా ప్రభుత్వంలో కొనసాగాయి. దీంతో మోడీ నిర్ణయాలను ప్రశ్నించలేక పోయారు. ఇప్పుడలా ఉంటుందా లేదా అన్నది త్వరలోనే తేలనుంది. బడ్జెట్ కేటాయింపులతో పాటు, రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలకు ఏ మేరకు విలువ ఇస్తారన్నది కూడా చూడాలి. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీని, కేంద్రమంత్రులను కలిసి పలు అంశాలను ప్రస్తావించారు. ఇవి ఏ మేరకు అమలు చేస్తారన్నది కూడా చూడాలి. గతంలో ఎన్‌డిఎ పక్షాల సమావేశాలు..చర్చలు ఉండేవి. వాజ్‌పేయ్ హయాంలో అన్ని పక్షాలను కలుపుకుని పోయే అవకాశం ఉండేది. పార్టీలో కూడా చర్చలు ఉండేవి. కానీ మోడీ పగ్గాలు చేపట్టాక గత పదేళ్లలో అలాంటి అవకాశం లేదు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏకపక్ష నిర్ణయాలపై ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు. పూర్తి మెజార్టీతో



నరేంద్రమోడీ అధికారం చేపట్టిన తరవాత పదేళ్లుగా ఎన్‌డిఎ పార్టీలకు సంకటంగా మారింది. సొంత పార్టీలోనూ ఆయనను ఎదరించేవారు కరువయ్యారు. దీంతో ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుం టున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టించారు. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది కొంత మెరుగ్గా ఉంది. వారికి ప్రశ్నించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎపి సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నిలదీసే అవాకాశం ఉంది. నితీశ్ కుమార్‌కు కూడా అంతే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలను మోడీ ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

అమరావతి నిర్మాణం, పోలవరం, విశ్వాఖ ఉక్కు ఫ్యాక్టరీల విషయంలో వ్యూహం ఎలా ఉండబోతున్నేది చూడాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాల కారణంగానే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారు. అయితే తనకు బలముందున్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు సమయం వచ్చినప్పుడు తమ నిర్ణయం తీసుకంటారని రుజువు చేశారు. దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఇలా ఒంటెద్దు పోకడలతో పోతే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడకుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. తెలంగాణలో బిజెపిని వ్యతిరేకించే వారు మళ్లీ కాంగ్రెస్ పంచన చేరుతున్నాయని, వ్యక్తులు కూడా చేరుతారని గమనించాలి. పప్పు ముద్దంటూ రాహుల్ ను ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన నేతలకు కర్నాటక ఫలితాలు చెంపదెబ్బకొట్టి చూపాయి. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం

కన్నా ప్రజలను గుర్తించి పనిచేసుకుంటూ పోవాలి. ఇకపోతే పెడ ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోకపోతే ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ఇకనుంచయినా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై గతంలో టీడీపీ అసంతృప్తి వ్యక్తం చేసినా దానికి తగ్గట్లుగా కార్యాచరణకు దిగలేదు.

వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు అవకాశాలు దక్కడం లేదు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. విపక్షాలు ఏకతాటిపైకి రావడంతో బీజేపీకి కొంత బలం తగ్గింది. పూర్తిస్థాయి మెజార్టీని సంపాదించుకోలేక పోయింది. ఏపీ విభజన జరిగినపుడు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు వేదికపైనే వాగ్దానం చేశారు. దాన్ని అమలు చేయకపోవడం సరైనది కాదు. బీజేపీ సంకీర్ణ ధర్మాన్ని పాటించకుండా బెదరింపు ధోరణిలో ప్రవర్తించింది. మోడీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే దేశంలో బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. అందువల్ల ఇప్పుడు రాష్ట్రాలను, ఎన్‌డిఎ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.. ఇరు రాష్ట్రాల సిఎంలు ఇచ్చిన వినతి పత్రాలపై సత్వర చర్యలు తీసుకోవాలి. అది రాష్ట్రాల పురోగతిలో ప్రభావం చూపగలదు. అందుకు మోడీ వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి.

# పౌరసరఫరాల అక్రమాలపై నజర్

**పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా**

హైదరాబాద్,జూలై7 (అక్షరంన్యూస్)

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ



వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా

వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ

పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

# విశాఖ ఉక్కుపై స్థానిక బిజెపి పోరాడాలి

**కేంద్ర నిర్ణయం అమలు కాకుండా చూడాలి**

**కార్మిక సంఘాలు, నేతల డిమాండ్**

విశాఖపట్టణం,జూలై7(అక్షరంన్యూస్)

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం దూకుడుగా వెళ్తుండగా, అదే స్థాయిలో కార్మికవర్గం ప్రతిఘటన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. గత ఐదేళ్లుగ ఆప ఓరాటాలు చేశారు. దీనిని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు పోరాటం చేస్తున్నాయి. కార్మిక సంఘాలు ఈ విషయంలో ముందున్నాయి. కేంద్రం కార్యరంగంలోకి దిగకుండా సమిష్టిగా పోరాడాయి. ఇప్పుడు ఎపిలో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో పాటు, బిజెపి కూడా భాగస్వామి కావడంతో ఇక బిజెపిపై పెద్ద బాధ్యత ఉంది. ప్రైవేటీకరణ పక్రియ సాఫీగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేళ బిజెపి నేతలు దీనిని అడ్డుకోవాలి. ప్రజల ఆందోళనలు పట్టించుకోకుండా ముందుకే వెళ్లాలన్న పట్టుదలతో వెలితే ఎదురుదాడి తప్పక పోవచ్చు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నిరసనలు తెలుపుతున్నారు. మరోవైపు కార్మికుల నిరాహారదీక్షలు సాగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం వేడెక్కుతోంది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా పోరాట కమిటీ సమాయత్తమవుతోంది. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో ర్యాలీ నిర్వహించి తమ నిరసనలు తెలియచేస్తూనే ఉంది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరించాలని కార్మికవర్గం కోరుతోంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఉద్యమం లో పాల్గొనాలని, రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా పార్లమెంట్‌లో ఉక్కు ప్రైవేటీకరణ అంశం లెవనెత్తి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తేవాలని పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్ణయాలతో ఉద్యోగులు, కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరణ ను అంగీకరించబోమని నినదించాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రకటన వెలువడిన మరుక్షణం నుంచే ఇక్కడ ఉద్యమం ప్రారంభమయింది. ఉక్కు కార్మిక సంఘాలు, వివిధ అసోసియేషన్లు, అధికారుల సంఘాలు కలసి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా ఏర్పడ్డారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్లాంట్ ప్రైవేటీకరణపై పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనతో జాతీయ రహదారి దిగ్బంధం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన తమ నిరసన తెలిపారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగు తున్నా కేంద్రం పట్టించుకోకుండా సలహాదారుల ప్రకటన చేయడంతో పోరాట కమిటీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తోంది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోను ఆందోళనలు చేశారు. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి రాజకీయ ప్రముఖులను కలిసి మద్దతు కూడగడతామని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన, ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ను కేంద్రం తెగనమ్ముతంటేఎలా చూస్తూ ఊరుకుంటారని మండిపడ్డారు. విశాఖ కోసం అవసరమైతే బిజెపి నేతలు పదవులు వదలుకోవాలని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. అప్పుడే విశాఖ ఉక్కును కాపాడుకోగలమని అన్నారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ కాకుండా అడ్డుకునే శక్తి వారికే ఉందని చొరవ తీసుకోవాలని, లేకపోతే పశ్చాత్తాపపడాల్సి వస్తుందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నోటిఫికేషన్‌ను వెనక్కు తీసుకునేంతవరకు కార్యాచరణ ఉండాల్సిందేనని ఉద్ఘాటించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యక్ష పోరాటం చేయాలన్నారు.

# తేరుకోలేక పోతున్న నిర్మాణ రంగం



కొల్లూరు ఇటుకకు దక్కని ఆదరణ

విజయవాడ,జూలై7(:(అక్షరంన్యూస్) గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో చేసిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడంతో ఆ పనులు నిలిచిపోయాయి. క్రమేపీ ఇసుక కొరత తీరినప్పటికీ నిర్మాణరంగం తేరుకోకపోవడంతో ఆ ప్రభావం ఇటుక పరిశ్రమపై పడింది. కొల్లూరు మండలంలోని లంకగ్రామాల్లో సుమారు 200 వరకు ఇటుక పరిశ్రమలు ఉన్నాయి. గత మూడు నాలుగేళ్లుగా ధర పలుకగా నేడు కొనుగోళ్లు బాగా తగ్గిపోవడంతో ధరలు సగానికి సగం పడిపోయాయి. గత సీజన్‌లో తీసిన ఇటుకలు బట్టీల రూపంలో కల్లాల్లోనే ఉండటంతో పరిశ్రమదారులు ఇటుక ఉత్పత్తిని తగ్గించేశారు. గత సీజన్‌లో 50 లక్షల ఇటుకలు తీసిన వారు నేడు 20 లక్షల ఇటుకలను మాత్రమే ఉత్పత్తి చేసేందుకు సిద్ధమయ్యారు. మరి కొంతమంది గత 7-8 నెలలుగా ఇటుకల విక్రయాలు లేకపోవడం, ధరలు క్షీణించడంతో నష్టపోయిన పరిశ్రమదారులు ఇటుకతీతకు ప్రస్తుత సీజన్‌లో స్వస్తి పలికారు. ఇటుక పరిశ్రమపై ఆధారపడిన వేలాదిమంది కూలీలు ఈ సీజన్‌లో ఉపాధి కోల్పోయారు. ఇటుక ఉత్పత్తిని పరిశ్రమదారులు సగానికి పైగా తగ్గించి గతంలో కంటే తక్కువ మంది కూలీలతో ఇటుక ఉత్పత్తి చేయిస్తున్నారు. కూలీలకు ఉపాధి లేకపోవడంతో చేసేదిలేక పరిశ్రమదారుల వద్దకు వెళ్లి కొంతకూలీ తగ్గించి అయినా పనులు చూపించాలని కోరుతుండటం గమనార్హం! కొల్లూరు ఇటుక పరిశ్రమల్లో పనిచేసేందుకు పరిసర గ్రామాల నుంచే కాకుండా విశాఖపట్నం, తూర్పు గోదావరి, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల నుంచి వేలాది మంది కూలీలు ఇటుక తీతకు వలస వస్తారు. ప్రస్తుత సీజన్‌లో వలస కూలీల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఇటుక విక్రయాలు తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా వ్యవస్థపైనా పడింది. పరిశ్రమల్లో ఉత్పత్తి చేసిన ఇటుకను చేరవేయడంపై 300కు పైగా లారీలు, 500కు పైగా ట్రాక్టర్లు ఆధారపడి ఉన్నాయి. ఇటుక రవాణా లేకపోవడంతో వాటిపై ఆధారపడి జీవించేవారికి ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటుక ఉత్పత్తి చేస్తే లక్ష ఇటుకలకు రూ.లక్షన్నర వరకు నష్టం వస్తున్నట్లు పరిశ్రమదారులు చెబుతున్నారు. ఒక్క ఇటుక తయారీకి నాలుగున్నర రూపాయలు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఒక ఇటుకను మూడు రూపాయలకు మాత్రమే విక్రయించడం వల్ల నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇటుక తయారీ చేసి కాల్చిన తర్వాత కొన్ని ఇటుకలు చిట్యాలుగా, దూతరాయిగా అవుతాయని వాటిని తక్కువ ధరకే విక్రయించాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇవన్నీ లెక్కేస్తే లక్ష ఇటుకలు తయారుచేస్తే రూ.లక్షన్నర నష్టపోవాల్సి వస్తుందని పరిశ్రమదారులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు భవిష్యత్తులోనూ కొనసాగితే ఇటుక పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మందకొడిగా పన్ను వసూళ్లు

**బకాయిలు రాబట్టడంలో నిర్లక్ష్యం**




హైదరాబాద్,జూలై7(అక్షరంన్యూస్)

జంటనగరాల్లో ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం,కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజురోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది.లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలిటీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ ఏడాది ఆస్తి పన్ను, దుకాణాల అద్దె, కొళాయిల పన్ను కలుపుకుని 50 శాతానికి మించి వసూలు కాలేదని సమాచారం. పన్ను వసూళ్ళలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల మునిసిపాలిటీకి రావాల్సిన మేర ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడం లేదు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సమకూర్చా లంటే పన్నుల రూపంలో ప్రజలు ఆదాయం చెల్లించాల్సి ఉంది. అధికార యంత్రాంగం నిర్లిప్తత, కింది స్థాయి ఉద్యోగుల ఉదాసీనత కారణంగా సరైన అస్సెస్‌మెంట్ చేయకపోవడం వల్లే పట్టణం పరిగినంత వేగంగా ఆదాయం పెరగడం లేదని తెలుస్తోంది.మునిసిపాలిటీకి ఆదాయం ఆస్తి పన్ను, మునిసిపల్ దుకాణాల అద్దదె రూపంలో వస్తుంది. వ్యాపార, వాణజ్య సముదాయాలు, మాల్స్, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్‌లు, సినిమా థియేటర్లు, విద్యాసంస్థలు, షోరూంల నుంచి ఆదాయం ఎంతో రావాలి.

# చిత్రోదయం

# దుమ్మురేపుతున్న కల్కి వసూళ్లు

## రాజమౌళిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ



'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్'లతో ప్రపంచాన్ని ఆకర్షించిన రాజమౌళిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ రూపొందించింది. దీని స్ట్రీమింగ్ తేదీని, ఇందులో ఏం చూపనున్నారో తెలుపుతూ తాజాగా ఆ సంస్థ పోస్ట్ పెట్టింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసింది. 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో ఇది రానున్నట్లు తెలిపింది. 'ఒక మనిషి.. అనేక బ్లాక్‌బస్టర్‌లు.. అంతులేని ఆశయం. ఈ లెజెండరీ దర్శకుడు ఇంత గుర్తింపు తెచ్చుకోవడానికి ఎంత కష్టపడ్డారు? ఎన్ని సంవత్సరాలు పట్టింది? ఇలాంటి అంశాలతో 'మోడ్రన్ మాస్టర్స్' రూపొందింది. ఆగస్టు2 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది' అని సంస్థ పేర్కొంది. దీన్ని అనుపమా చోప్రా సమర్పించనున్నారు. ఈ డాక్యుమెంటరీలో పలువురు హాలీవుడ్ దర్శకులు, సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు కూడా ఈ దర్శక ధీరుడితో వారి అనుబంధాన్ని పంచుకోనున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి ప్రస్తుతం మహేశ్‌బాబుతో తీయనున్న ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్‌గా, హాలీవుడ్ ప్రముఖ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలకపాత్ర పోషించనున్నారని కూడా జోరుగా ప్రచారమవుతోంది. త్వరలోనే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రానుందని సమాచారం.

## రాజ్‌తరుణ్ కేసులో ట్విస్ట్


### లావణ్యకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తనని మోసం చేశాడంటూ అతని ప్రేయసి లావణ్య పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన విషయం తెలిసిందే. రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి వదిలేసి వెళ్లిపోయాడని లావణ్య నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తాము విడిపోవడానికి కారణం ఓ సినీ నటి అని, రాజ్ తరుణ్‌ను వదిలేయకపోతే చంపేసి బాడీ కూడా దొరకకుండా చేస్తామని బెదిరించినట్లు సినీ నటితోపాటు ఆమె సోదరుడిపై ఫిర్యాదు చేసింది లావణ్య. అయితే ఈ కేసులో పోలీసులు లావణ్యకే రివర్సులో నోటీసులిచ్చారు. ఈ నోటీసులో ఫిర్యాదుకు సంబంధించి తగిన ఆధారాలు సమర్పించాలని 91 సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేశారు. అయితే ఈ నోటీసులపై ఇంకా లావణ్య స్పందించలేదు. మరోవైపు లావణ్యను విచారణకు పిలిస్తే.. తన వైపు వాదనలను కూడా వినిపిస్తానని నటుడు రాజ్ తరుణ్ నార్సింగి పోలీసులతో చెప్పినట్లు సమాచారం. కాగా.. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

పదకొండేళ్లుగా రాజ్‌తరుణ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నా. గుడిలో కూడా పెళ్లి చేసుకున్నాం. కానీ తన సినిమాలో నటిస్తోన్న హీరోయిన్‌తో అఫైర్ పెట్టుకొని నన్ను వదిలేశాడు. 3 నెలల క్రితం రాజ్ తరుణ్ ఇంటి నుంచి వెళ్లిపోయి దూరంగా ఉంటున్నాడు. రాజ్ తరుణ్‌ను వదిలేయకపోతే చంపేసి బాడీ కూడా మాయం చేస్తామని బెదిరిస్తున్నారు. రాజ్ తరుణ్ నా ప్రపంచం..రాజ్ తరుణ్ నాకు కావాలి. నాకు న్యాయం చేయాలి. గతంలో తనను డ్రగ్స్ కేసులో కావాలనే ఇరికించారని లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కేసులో అరెస్టై 45 రోజులు జైల్లో ఉన్నానని.. ఆ సమయంలో రాజ్ తరుణ్ తనకెలాంటి సాయం చేయలేదని పేర్కొంది లావణ్య. అయితే ఈ వ్యాఖ్యలపై స్పందించిన రాజ్ తరుణ్.. లావణ్యను నేను మోసం చేసిన మాట అవాస్తవం. లావణ్యతో నేను ఇంతకుముందు రిలేషన్‌లో ఉన్నాను. కానీ లావణ్య డ్రగ్స్ వాడడం మొదలుపెట్టింది. అదే కాకుండా వేరే అబ్బాయితో లావణ్య రిలేషన్‌షిప్‌లో ఉంది. కన్న తండ్రిని కూడా లావణ్య మోసం చేసింది. ఇంట్లో ఉంటునే నన్ను టార్చర్ పెట్టింది. అందుకే లావణ్య టార్చర్ భరించలేకపోయా.. లావణ్యను నేను మోసం చేయలేదు. తానే నన్ను మోసం చేసింది. అందువలనే నేను జీవితంలో పెళ్లి చేసుకోవద్దు అనుకుంటున్నా అంటూ రాజ్ తరుణ్ వెల్లడించాడు.

## ఉత్తరాది నుంచి వచ్చిన మాల్వి

### రాజ్‌తరుణ్‌తో సినిమాలో హీరోయిన్



తెలుగు యువ నటుడు రాజ్ తరుణ్ ఇప్పుడు వార్తల్లో వున్నాడు. అతని ప్రియురాలు అని చెప్పుకుంటున్న లావణ్య అనే అమ్మాయి నార్సింగి పోలీసు స్టేషన్ లో రాజ్ తరుణ్ పై ఫిర్యాదు చేసింది. తనని ప్రేమించి, పెళ్లి చేసుకుంటాను అని మోసం చేశాడని ఆ ఫిర్యాదులో పేర్కొంది. అలాగే రాజ్ తరుణ్ ఇప్పుడు చేస్తున్న సినిమా 'తిరగబడరా స్వామి' లో కథానాయికగా చేస్తున్న మాల్వి మల్హోత్రాతో కలిసి ఉంటున్నాడని కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్టుగా తెలిసింది. అయితే లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నట్టుగా రాజ్ తరుణ్ నిజంగానే మాల్వి తో వుంటున్నాడా? ఇంతకీ ఈ మాల్వి ఎవరు అన్న ఆసక్తి వస్తోంది. మాల్వి మల్హోత్రా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో మండి అనే వూర్లో ఒక పంజాబీ కుటుంబంలో పుట్టింది. చదువంతా చండీగఢ్ లో సాగింది, తరువాత ఆమె ముంబాయి షిఫ్ట్ అయి, మాస్టర్స్ ఇన్ కంప్యూటర్స్ కోసం యూనివర్సిటీ అఫ్ ముంబైలో చదివింది. నటిగా ముందుగా కనిపించింది మాత్రం బుల్లితెరపైనే, 2017లో 'ఉడాన్' అనే సీరియల్ లో.. వెండితెరపై ఆమె అరంగేట్రం చేసింది 'హోటల్ మిలన్' అనే సినిమాలో. ఇది 2018లో విడుదలైంది. సుమారు నాలుగేళ్ల తరువాత మాల్వి 'తమస్' అనే ఒక షార్ట్ ఫిలింలో నటించింది. ఇది 2022లో వచ్చింది. ఆ తరువాత సంవత్సరం మాల్వి ఒక ఓటిటి సినిమాలో నటించింది, కానీ ఆమెకి తగినంత గుర్తింపు రాలేదనే చెప్పాలి. 2023లో 'అభ్యుహం' అనే సినిమాతో మలయాళంలో అరంగేట్రం చేసింది.


## 800కోట్లకు చేరినట్లు చిత్రబృందం పోస్ట్

ప్రభాస్ కీలక పాత్రలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2829 ఏడీ' హవా కొనసాగుతోంది. యాక్షన్ సన్నివేశాలు, విజువల్ ఎఫెక్ట్స్‌తో అత్యంత ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న ఈ చిత్రం కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తొలిరోజే రూ.191.5 కోట్లు వసూలు చేసిన 'కల్కి' ఇప్పుడు రూ.800కోట్లను తన ఖాతాలో వేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం పోస్ట్ పెట్టింది. ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఓ ఫొటోను షేర్ చేసింది. ఈ మైథాలజీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరడమే తరువాయి అంటూ ప్రభాస్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'కల్కి 2829 ఏడీ' విడుదలకు ముందే అమెరికాలో ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా అక్కడ ఈ చిత్రం నిడివి తగ్గించినట్లు తెలుస్తోంది. దాదాపు 3 గంటలపైన నిడివి ఉన్న 'కల్కి'.. ఇకపై 2.45 గంటలు ప్రదర్శితం కానుంది. చిత్ర నిర్మాణ సంస్థ పెట్టిన ఓ పోస్టర్‌లో ఈ విషయం స్పష్టమవుతోంది.

## మరో మూడేళ్లకు..కల్కి సెకండ్ పార్ట్




ప్రభాస్ కథానాయకుడిగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన 'కల్కి 2898ఏడి' సినిమా గత వారం విడుదలైంది. ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది అనే చెప్పాలి. ఇందులో బాలీవుడ్ లెజండరీ నటుడు అమితాబ్ బచ్చన్, ఇంకొక లెజండరీ నటుడు కమల్ హాసన్ కూడా వున్నారు. ఇప్పుడు విడుదలయింది మొదటి పార్టు అని, రెండో పార్టు ఇంకో మూడు సంవత్సరాల తరువాత విడుదలయ్యే అవకాశం ఉందని అంటున్నారు. సినిమాలో ప్రభాస్ పాత్ర నిడివి చాలా తక్కువయిందని టాక్ వినిపించింది అన్న సమాధానానికి దర్శకుడు రెండో పార్టులో ఎక్కువ ఉంటుంది అని చెప్పారు. ఈ సినిమా ఫస్ట్ హాఫ్ అయ్యేసరికి చాలామంది ప్రేక్షకులకి అర్థం కాలేదు. సినిమా కూడా చాలా నెమ్మదిగా సాగుతూ ఉండటంతో ప్రేక్షకులకి కొంచెం బోర్ కూడా కొట్టింది అనే వార్తలు వినిపించాయి. అదే విషయాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా ఒప్పుకున్నారు. కాంప్లెక్స్‌లో సన్నివేశాలని కొంచెం వేరేగా చూపిస్తే నిడివి తగ్గి ఉండేదని చెప్పారు. ఆ విమర్శని నేను పాజిటివ్ గానే తీసుకుంటున్నాను అని చెప్పారు నాగ్ అశ్విన్. అలాగే సినిమా అయ్యాక డబ్బింగ్ కూడా బాగోలేదని సామాజిక మాధ్యమాల్లో బాగా విమర్శలు వచ్చాయి. దానికి నాగ్ అశ్విన్ కూడా డబ్బింగ్ అనుకున్నంత సరిగ్గా రాలేదని ఒప్పుకున్నారు. ఆ పాత్ర వేసినవాళ్ళే డబ్బింగ్ చెపితే బాగుంటుంది అని చెప్పించాం, కానీ అది పట్టినట్టు ఉందని తరువాత అర్థం అయింది అని నాగ్ అశ్విన్ చెప్పారు. నేపధ్య సంగీతం గురించి మాట్లాడుతూ కూడా కొన్ని చోట్ల బాగుంది, కొన్ని సన్నివేశాల్లో ఇంకా కొంచెం బాగుంటే బాగుండేది అనే ఫీలింగ్ తనకి కూడా వచ్చింది అని నాగ్ అశ్విన్ అన్నారు.



# క్రీడోదయం

## అంబానీ సంగీత్ వేడుకలో పాల్గొన్న రోహిత్ శర్మ

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా సంగీత్ కార్యక్రమం నిర్వహించగా.. రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీ20 ప్రపంచకప్ విజేతలు, ముంబై ఇండియన్స్ ప్లేయర్స్ అయిన రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలకు అరుదైన గౌరవం లభించింది. సంగీత్ వేడుక వేదికపైకి ఈ ప్రపంచకప్ విజేతలను నీతా అంబానీ సాదరంగా ఆహ్వానించగా.. అక్కడున్న ప్రముఖులంతా చప్పట్లతో వారిని అభినందించారు. దాంతో ఆ ప్రాంగణమంతా టీమిండియా నినాదాలతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా వారి విజయాన్ని ప్రశంసిస్తూ నీతా అంబానీ కన్నీటి పర్యంతమయ్యారు. తొలుత రోహిత్ శర్మను వేదికపైకి ఆహ్వానించిన ఆమె ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయారు. రోహిత్ తర్వాత సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలను ఆహ్వానించిన నీతా అంబానీ ప్రపంచకప్‌లో వారి పాత్రను, ఘనతలను వివరించారు. ఈ ముగ్గురు ఆటగాళ్లు వేదికపై వచ్చి నీతా అంబానీని హత్తుకున్నారు. 'కష్టాలు ఎప్పటికీ ఉండవు. కానీ వాటికి ఎదురు నిలిచినవారే ముందుకు సాగగలరు'అని హార్దిక్ పాండ్యాపై వచ్చిన విమర్శలను ఉద్దేశించి నీతా అంబానీ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ముఖేష్ అంబానీ ప్రపంచకప్ విజేతలను అభినందించారు. 2011 తర్వాత దేశానికి ప్రపంచకప్ అందించి అందరూ గర్వపడేలా చేశారంటూ కొనియాడారు. ఈ వేడుకలో రోహిత్, సూర్య, హార్దిక్ ముగ్గురూ.. నల్లని దుస్తులు ధరించడం విశేషం. ఈ వేడుకకు టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కూడా హాజరయ్యారు. ముంబై ఇండియన్స్‌కే చెందిన జస్‌ప్రీత్ బుమ్రా ఈ వేడుకకు హాజరు కాలేదు. అంతకుముందు జరిగిన సంగీత్ కార్యక్రమంలో ముఖేష్ అంబానీ కుటుంబ సభ్యులు ఆటాపాటాలతో అలరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్న వైరా లయన్స్ క్లబ్..





**- డాక్టర్ కాపా మురళీకృష్ణ**
**- ఘనంగా లయన్ అధ్యక్షుడు చింతలపూడి ప్రమాణ స్వీకారం..**
**- 18 సంవత్సరాల్లో నాలుగు కోట్లకు పైగా సేవా కార్యక్రమాలు**

**ఖమ్మం/ వైరా జూలై 7 (అక్షరంన్యూస్):** సామాజిక సేవే ధ్యేయంగా వైరా లయన్స్ క్లబ్ పనిచేస్తూ సమాజాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా 19వ ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో వైరా లయన్స్ క్లబ్ 18 సంవత్సరాల్లో దాదాపు నాలుగు కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు 18 సంవత్సరాలలో విద్యార్థులకు అభాగ్యులకు నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. పేదలకు లబ్ధి చేకూర్చేలా నిర్వహించే సేవా కార్యక్రమాల వల్ల నిజమైన సంతృప్తి లభిస్తుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛభారత్ దేశానికి రెండు కళ్ళు అని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి విరివిగా వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి సభ్యుడు పాల్గొనాలని తెలిపారు. 19 వ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావును ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఇమీడియట్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అంతర్జాతీయ స్థాయిలోనే వైరా లయన్స్ క్లబ్ గుర్తింపు సాధించిందని తెలిపారు. క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారాన్ని గండ్ర సోమిరెడ్డి నిర్వహించారు. నూతన అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో బోర్డు డైరెక్టర్లు సూచనలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మూడు సేవా కార్యక్రమాలను క్లబ్బు చేపట్టింది నిరుపేద మహిళలైనా కుదురుపాక సైదమ్మ విజయలకు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు మహిళా కోఆర్డినేటర్ మాదినే ని సునీత సహకారంతో రెండు కుట్టుమిషన్లు అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ సహాయ సహకారంతో వీల్ చైర్ ను మౌలానా అనే దివ్యాంగునికి అందించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్పర్సన్ గా లగడపాటి ప్రభాకర్ రావు కోచైర్ పర్సన్ గా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజియన్ చైర్మన్ దేవరశెట్టి పూర్ణచంద్రరావు జోన్ చైర్మన్ లు పెనుగొండ ఉపేందర్ రావు ఉంద్రు వరలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు . ఫిఆర్వో ఏపూరి రాజారావు అబ్బురి రమేష్ మరికంటి రాంగోపాల్ నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు రాయపూడి వెంకటేష్ గద్దె నీరజ అనుమాయమ్మ చింతోజు నాగేశ్వరరావు చింతోజు సీత మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు సంగిశెట్టి వెంకటేశ్వర్లు పులి కృష్ణార్జునరావ్ చెరుకూరు శ్రీనివాసరావు మరికంటి శివ మరికంటి డిడి కుమారి వై బుచ్చి రామారావు మాదినేనిదుర్గా ప్రసాద్ రంగా సత్యనారాయణ పాయల నాగేశ్వరరావు కాటేపల్లి రామకృష్ణ కొమిరిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**-సమగ్ర దర్యాప్తు జరిపించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడాలి...**
**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై7/అక్షరం న్యూస్ :** ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన పోలీసు అధికారులపై న్యాయ విచారణ జరిపించి, ఆత్మహత్యకు ప్రేరేపించేలా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత కుటుంబానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ చిన్ననాటి నుండే కష్టపడే మనస్తత్వం, అందరితో స్నేహభావంగా మెలుగుతూ, ప్రజలకి ,పార్టీల నాయకత్వానికి స్నేహభావంతో మెలిగే శ్రీనివాస్ మరణం పట్ల సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం దారుణమని ఈ సంఘటనలకు కారణాలను క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపించి, ప్రేరేపించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఎస్సై శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. శ్రీనివాస్ భార్య కు ప్రభుత్వము ఉన్నతమైన ఉద్యోగాన్ని కల్పించి వారి పిల్లలకు అండగా ఉండాలన్నారు. ఇటువంటి సంఘటనలు పున్నారావృతం కాకుండా పోలీసు వ్యవస్థను పటిష్టపరిచి పోలీసు డిపార్ట్మెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తిన పై అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి కారకులను విచారణ జరిపించి తక్షణమే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సకాలంలో స్పందించకపోవడం వలన ఇటువంటి ఘటనలకు కారణమవుతున్నాయని ఎస్సై శ్రీనివాస్ మరణ వాంగ్మూలమే ఆధారంగా కనిపిస్తుందని కనకయ్య అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించే పోలీసు వ్యవస్థ లోనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే జవాబుదారీతనం ఎలా నిరూపించుకుంటారో అర్థం కాని స్థితిలో పాలకవర్గాలు, పోలీసులు ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసు వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని పరిష్కారం చేయాలని అంతర్గత సమస్యలు తలెత్తినప్పుడు తక్షణమే చర్యలు తీసుకునేలా అన్యాయానికి గురైన వారిని న్యాయం కల్పించేలా ఒక కమిటీని వేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా కమిటీ సమావేశానికి తరలిన జిల్లా మహిళలు





**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా కమిటీ ప్రథమ వార్షిక సమావేశానికి పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ కు భారీ ఎత్తున మహిళా సభ్యులు తరలి వెళ్లారు. జిల్లా నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గాండ్ల తేలకుల, రాష్ట్ర నాయకురాలు జక్కం రమాదేవి పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెన్నంపల్లి లక్ష్మి ప్రధాన కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ మొదటి మహాసభకు మహిళల నుంచి మంచి స్పందన లభించిందని అన్నారు. ఆదివారం అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ అధ్యక్షతన వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రథమ మహాసభకు ఎంపీ కడియం కావ్య తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారని అన్నారు. అఖిల గాండ్ల తెలికుల మహిళ కమిటీ ప్రథమ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన సభ్యులకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కావ్య అభినందనలు తెలుపుతూ మహిళ చైతన్యాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త అనంతలక్ష్మి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిటీ నాయకులు సంగీత భవాని, సాయి లక్ష్మి తో పాటు రామగుండం నియోజకవర్గ మహిళా నాయకురాలు సుహాసిని ఆధ్వర్యంలో మహిళలు హాజరయ్యారు.

# మానవ హక్కుల దండోరే మాదిగ దండోరా




**- కొయ్యడ మల్లేష్ మాదిగ రాష్ట్ర నాయకులు**

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 7 :** మానవహక్కుల దండోరనే మాదిగ దండోరా అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్చార్జి దర్శనాల రవి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమ%శీ% నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం హక్కులు రాజ్యాధికారం అనే నినాదాలు తోటిమందకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు అవుతోంది. ఈ 30 సంవత్సరాల కాలంలో ఎమ్మార్పీఎస్ మాదిగల హక్కులను పరిరక్షించడమే కాకుండా సమాజంలో బ్రతుకుతున్న సబ్బండ వర్గాల పేద ప్రజల కోసం కూడా పోరాటం చేసింది కాబట్టే అది మాదిగ హక్కుల దండోరా కాదు మానవ హక్కుల దండోరా అని అన్నారు,30 సంవత్సరాలుగా ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించేది మాత్రం దండోరా ఎంఆర్పిఎస్ మాత్రమే మా నాయకుడు కృష్ణ మాత్రమే ఎందుకంటే ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకునే కాడ విఫలమైన ప్రతిసారి పేద ప్రజల పక్షాన ఎమ్మార్పీఎస్ నిలబడింది పోరాడింది ఫలితాలు సాధించింది కాబట్టి సమాజంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఎంఆర్పీఎస్ కు అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు,

కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మహాజన సోషలిస్ట్ పార్టీ జనగామ జిల్లా నాయకులు మచ్చ అబ్బయ్య, సుంచు సురేందర్, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్ కిరణ్, ఎం ఇ ఎఫ్ జిల్లా నాయకులు నక్క సురేష్ మాదిగ, దళిత నాయకులు, కొమ్ము రాజు, బిర్రు మధు, గడ్డం నగేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కదారి శ్రీకాంత్, కదారి విక్రమ్, బోట్ల నాగరాజు, దర్శనాల సౌశ్వవ్, కదారి శ్రీకాంత్ మాదిగ (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ జూలై 07(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేశారు. మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఆత్మగౌరవ హక్కుల పోరాటానికి, 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటితో 30 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం రోజే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు రావడం హర్షనీయమన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు పెంచడంలో మందకృష్ణ మాదిగ కృషి మరువలేనిది అన్నారు. మందకృష్ణ మాదిగ కృషితోటే ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందని అన్నారు. అనంతరం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్యాగల సారయ్య, ఎదులాపురం మొగిలి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి మధుకర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, నక్క సునీల్, పార్నందుల సురేష్, పార్నందుల మహేందర్, వర్కిల్ల కిషోర్ కుమార్, మాట్ల వెంకట్, సాతురి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంబాబు యువసేన సభ్యులు ఎండి హర్షద్ జన్మదిన వేడుకలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 7 :** మండలం కేంద్రంలోని మారుజోడు రాంబాబు స్వగృహంలో రాంబాబు యువసేన సభ్యులు ఎండి హర్షద్ జన్మదిన వేడుకలు ఆదివారం రాంబాబుచేతుల మిదుగాఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి మండలం కాంగ్రెస్ నాయకులు నామాల బుచ్చయ్య, మేకల నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ గారు, గాద రమేష్, కావటి భాస్కర్ , ఏదునూరి గట్టేశం, అశోకు, లోని శ్రావణ్ కుమార్, రంగు రాజు, గడ్డమీద కిరణ్, రొయ్యల భాస్కర్, రొయ్యల కమలాకర్, రాంబాబు యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాస్ మరణం రాష్ట్ర రాజకీయాలకు లోటు

**-కమ్యూనిస్టుల పట్ల డి.శ్రీనివాస్ సానుకూలంగా ఉండేవారు**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**





**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై 7/అక్షరం న్యూస్ :** గచ్చిబౌలిలోనీ హెూటల్ తాజ్ కృష్ణ లో జరిగిన మాజీమంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డి. శ్రీనివాస్ సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల పట్ల డి.శ్రీనివాస్ సానుకూలంగా ఉండేవారని అన్నారు. ఆనాడు రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు దేశంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటుకు కీలకం గా ఉన్నారని అన్నారు. ఆయన మరణం రాష్ట్ర రాజకీయాలకు లోటని అన్నారు. ఈ సందర్భంగా డి. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ధర్మపురి అరవింద్ ను కలిసి సానుభూతి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులుగా జీడికంటి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 7 :** కాంగ్రెస్ పార్టీ రఘునాథపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులుగా జీడికంటి రాజ్ కుమార్ నియామకం అయ్యారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీడికంటి రాజ్ కుమార్ ని ఎస్సి సెల్ మండల అధ్యక్షులుగా నియమకం అయ్యారు. ఈసందర్భంగా జీడికంటి రాజ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియమానికి సహకరించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పీసీసీ సభ్యురాలు సింగపురం ఇందిరా, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, నల్ల శ్రీరాములు, మాజీ జడ్పీటీసీలు మారుజోడు రాంబాబు, బొల్లం అజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే రమేష్, మేకల నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ పిసిసి అధ్యక్షులు డి. శ్రీనివాస్ కు శ్రద్ధాంజలి ఘటించిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి జూలై 7 అక్షరం న్యూస్ ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సంధ్య కన్వెన్షన్ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తండ్రి మాజీ రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ శ్రద్ధాంజలి సభకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి పాల్గొని నివాళి అర్పించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.

## పగడాల పాపయ్యకు దయాకర్ రెడ్డి పరామర్శ..



ఖమ్మం/ తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్): ఖమ్మం :అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పగడాల పాపయ్య ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యం బారి నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నేడు తల్లాడలో ఉచిత వైద్య శిబిరం

**- ప్రారంభించనున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్..**
**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: రాయల రాము**



**ఖమ్మం/తల్లాడ జూలై (అక్షరంన్యూస్):** తల్లాడ లో సోమవారం రాయల రాము ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ప్రారంభిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు రాయల రాము తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని చుసించడం తో తాను ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, యశోద హాస్పిటల్ వైద్యులు, మ్యాక్స్ ఐ కేర్ వైద్యులు, అంకుర చిన్నపిల్లల హాస్పిటల్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని రాయల రాము తెలిపారు. తల్లాడ లో జరిగే ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాయల రాము కోరారు. సోమవారం ఉదయం 8 గంటలకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రారంభిస్తున్నారని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనాలని కోరుకుంటున్నా అని రాయల రాము అన్నారు.

## ఎస్ ఐ మరణానికి కారకులపై కేసు నమోదు చేయాలి



**మహబూబాబాద్ /గార్ల /జులై 7/అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటఎస్సై గా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నటువంటి శ్రీరాముల శ్రీనివాస్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో స్థానిక సీఐ జితేందర్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది అగ్రకుల అహంకారంతో మానసికంగా ఇబ్బంది గురి చేయడంతో సూసైడ్ చేసుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మురళీ తారక రామారావు అన్నారు.కుల, మత,వర్గ రహిత సమాజ నిర్మాణంలో తనదైన పాత్ర పోషించి ప్రజలందరికి సమానంగా న్యాయం జరిగే విధంగా పనిచేయాల్సిన పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా కులం అనే రాకాసి అగ్రకుల ఉన్నత అధికారుల వలన ఎస్సై స్థాయి అధికారి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోవడం శోచనీయమని ఆయన అన్నారు.ఎస్సై మరణానికి కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే విధుల నుంచి తొలగించి,అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.

## శేషజీవితం సుఖమయం కావాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై7/అక్షరంన్యూస్ :** ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు, కార్మికుల శేషజీవితం సుఖమయం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. కొత్తగూడెం మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మర్రి లక్ష్మిని ఆదివారం ఉర్దూఘర్ నందు జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ మర్రి లక్ష్మి 35 సంవత్సరాలు మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి ఉత్తమమైన సేవలందించారని, ఆమె అనుభవాన్ని మున్సిపల్ శాఖ భవిష్యత్లో వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ శాఖా నుంచి లక్ష్మికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్లు త్వరితగతిన అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, సిపిఐ నాయకులు అల్లి హనుమంతు, అల్లి రాఘవులు, అల్లి శేఖర్, ముత్తమ్మ, రాందాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 07 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం అధ్యక్షుడు చెన్నాడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ప్రతి గడప నుండి డప్పు చప్పుల్లతో శివసత్తూల పూనకాల మధ్య బోనాలు తీసుకొని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ రఘురాముడు.. మీ అందరివాడు..







**- రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేస్తా..**
**- సీపీఎం, (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయాల సందర్శనలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**- సాయిబాబా ఆలయంలో పూజలు, కరుణగిరి చర్చిలో ప్రార్థనలు**

**ఖమ్మం/తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్):** ఖమ్మం:రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, అందరివాడిగా ఉండి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఆయన నగరంలోని వీడీవోస్ కాలనీలో సాయిబాబా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయీస్ చర్చిని సందర్శించి అక్కడ ప్రార్థన చేశారు. ఆ తర్వాత సీపీఎం, సీపీఐ(మాస్ లైన్) ప్రజాపంథా జిల్లా కార్యాలయాలకు వెళ్లి ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయానికి సహకరించినందుకు ఆ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు ఎంపీ కి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..తన గెలుపును.. అందరి విజయంగా భావిస్తానని కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రజాస్వామ్య పరిరక్షణకు తనవంతుగా లోక్ సభలో గళం విప్పుతానని అన్నారు. లోక్ సభ లో ప్రతిపక్ష హోదాలో ఉన్న తాము రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. ఓ ఎంపీగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా కలిసి విన్నవించొచ్చని అభయం ఇచ్చారు. సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నిరంకుశ బీజేపీని నిలువరించేందుకు ఇండియా కూటమికి మద్దతు ఇచ్చామని, భవిష్యత్తులోనూ ప్రజా వ్యతిరేక పోరాటాలలో కలిసి వస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్, రైతాంగ సమస్యలను ఈ సందర్భంగా ఎంపీ దృష్టికి తీసుకురాగా.. జిల్లా మంత్రులతో సంప్రదించి త్వరితగతిని పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, మిక్కిలినేని నరేందర్, సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, సుబ్బారావు, కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, బషీరుద్దీన్, డాక్టర్ భారవి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వె%శీ%కటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ , గుర్ర%శీ% అచ్చయ, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, సీవై.పుల్లయ్య, శివలింగం, కమ్మ కోటి నాగేశ్వరరావు, పుసులూరి నరేందర్ ఝాన్సీ, ఆజాద్, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆ మూడూ చట్టాలు వ్యక్తి స్వేచ్ఛనూ హరించే చట్టాలు..






**- పోలీసులకు న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసే అధికారం దేశద్రోహం పేరిట ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగ విరుద్ధం**
**- మూడు క్రిమినల్ చట్టాల అమలు- పర్యవసానాలు**
**- ప్రమాదాలు సెమినర్లో ఐలూ రాష్ట్ర అధ్యక్షులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ**
**- ఎలాంటి చర్చ లేకుండా ఏకపక్షంగా అమలు .. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ జూలై 7 (అక్షరంన్యూస్):** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు అత్యంత దుర్మార్గమైనవని ఐలూ రాష్ట్ర అధ్యక్షులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ చట్టాలన్నీ వ్యక్తిగత స్వేచ్ఛను సైతం హరించి వేస్తాయన్నారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన సుందరయ్య భవనంలో అదివారం ఏర్పాటు చేసిన 'మూడు క్రిమినల్ చట్టాల అమలు- పర్యవసానాలు - ప్రమాదాలు సెమినర్ 'లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. మూడు చట్టాలున్న శిక్షను పదేళ్లకు పొడిగించటం ఎంత వరకు సమంజసం అని కొల్లి సత్యనారాయణ ప్రశ్నించారు. ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్ లను భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సంహిత, భారతీయ సాక్షి సంహితగా మార్చడంతో పాటు కఠినమైన శిక్షలు అమలు చేస్తున్నారన్నారు. ఈ చట్టాల మార్పు వెనుక క్రమేణా ఇతర దేశాల నుంచి తీసుకొచ్చిన చట్టాల్లో మార్పు పేరుతో మొత్తంగా రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర దాగుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను తొలగించి, ప్రతిపక్షాల వాక్ స్వాతంత్ర్యాన్ని హరించి వేస్తారన్నారు. దేశద్రోహం, రాజద్రోహం పేరుతో సెక్షన్ 152లో చేసిన మార్పుతో దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీశారనే పేరుతో పదేళ్లపాటు శిక్షించే అధికారం ఇచ్చారన్నారు. ప్రాథమిక హక్కులకు సైతం ఇది భంగం కలిగిస్తుందన్నారు. మారణాయుధాలతో తిరగ కూడదనే చట్టాన్ని సైతం రద్దు చేశారని తెలిపారు. వ్యక్తిగత ప్రైవసీని హరించేలా చట్టం చేశారన్నారు. పోలీసులకు విస్తృత అధికారాలు ఇవ్వటం సరికాదన్నారు.

**ఏకపక్షంగా అమలు: నున్నా**

పార్లమెంట్ లో కానీ న్యాయవాదులతో కానీ ఎలాంటి చర్చ లేకుండానే కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చారని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ మూడు చట్టాలను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసే అధికారం పోలీసులకు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. దేశద్రోహం పేరిట ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దర్యాప్తు పేరుతో వ్యక్తిగత స్వేచ్ఛను హరించటం సరికాదన్నారు. ఈ సెమినార్ లో ఐలూ రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, జిల్లా బార్ కౌన్సిల్ కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలూ జిల్లా కార్యదర్శి నల్లమల నవీన్ చైతన్య, రాష్ట్ర నాయకులు మీసాల వెంకటేశ్వర్లు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బస్సు డ్రైవర్లకు ఆర్టీసీ రిక్రూట్ మెంట్ లో 50 శాతం అవకాశం కల్పించాలి

**-సిఐటీయు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై7/అక్షరం న్యూస్ :** ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు ను పర్మినెంట్ చేసి, నూతనంగా రిక్రూట్మెంట్ జరుగుతున్న డ్రైవర్లకు 50% అద్దె బస్సు డ్రైవర్లకు అవకాశం ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అద్దె బస్సుల ను నడుపుతూ అతి తక్కువ వేతనాలతో ఆర్టీసీకి సేవ చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే పర్మిడేంట్ చేయాలనీ, నూతనంగా డ్రైవర్ల ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భంగా 50% ఉద్యోగాలు అద్దె బస్సు డ్రైవర్లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అద్దె బస్సు డ్రైవర్లకు అవకాశాలు కల్పిస్తామని ప్రాధాన్యత గుర్తిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వెంటనే అద్దె బస్సు డ్రైవర్లను వారి శ్రమను పరిగణలోకి తీసుకొని పర్మినెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి. వీరన్న, అద్దె బస్సు యూనియన్ గౌరవ అధ్యక్షులు భూక్య రమేష్, సిఐటియు



నాయకులు లిక్కి బాలరాజు, కత్తి నరసింహ రావు,ఉపేష్ సంజీవరావు సతీష్ వీరభద్రం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 07 అక్షరం న్యూస్:** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోగల లద్నాపూర్ ఓసిపి 2 వద్ద శనివారం గంజాయి అమ్ముతున్న ఐదుగురు నిందితులను పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామగిరి ఎస్ ఐ కాట్రపు సందీప్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం లదనాపూర్ ఓసిపి-2 వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నాగేపల్లి గ్రామానికి చెందిన కొండవేనా అనిల్ , తన స్నేహితులు అయిన వాజీనేపల్లి గ్రామానికి చెందిన కొండేపాక రవి కిరణ్ , స్తంభంపల్లి గ్రామానికి చెందిన జాడి రాజేష్, గోపాలపురం గ్రామానికి చెందిన ఎరుకల భాస్కర్ , కిష్టం పల్లి గ్రామానికి చెందిన సుతారి శ్రీకాంత్ అను ఐదుగురు వ్యక్తులు 75 వేల రూపాయల విలువగల మూడు కిలోల గంజాయిని రెండు మోటార్ సైకిల్ పై నాగేపల్లి ఎక్స్ రోడ్ వైపు అమ్మకానికి తీసుకువస్తుండగా పట్టుకొని వారి వద్ద ఉన్న మూడు కేల గంజాయిని, రెండు మోటార్ సైకిల్, వారి యొక్క మొబైల్ ఫోన్ లను సీట్ చేసి వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం వీరందరిని మంథని సీఐ ఎన్ వెంకటేశ్వర్లు ఆదివారం రిమాండ్ కొరకు మంథని కోర్టుకు పంపించారు. నేరం చేయు విధానం అవసరాలకు మరియు జల్సా లకు డబ్బు లు సరిపోకపోవడంతో ఎలాగైనా తొందరగా సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వీరు ఇదివరకే గంజాయి తాగే అలవాటు ఉండటం వలన గంజాయి అమ్మడం వల్ల ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని అట్టి డబ్బులతో వారి అవసరాలు తీర్చుకోవచ్చని ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కాంతారావు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి చుట్టుపక్కల గ్రామాలలో రహస్యంగా గంజాయి తాగుడుకు అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు అమ్మడం జరుగుతుంది. ఎవరైనా గంజాయి అమ్మడం కానీ త్రాగడం కానీ అనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంథని సీఐ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609